అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
జిల్లాల అనుబంధం

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

•సంపుటి : 4 •సంచిక : 253 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ గురువారం 10 అక్టోబర్ 2024 •పేజీలు : 11 •వెల : 6/-

# రాహుల్‌ను తెలంగాణ రమ్మంటున్న కేటీఆర్ : కారణం...?



**అక్షరవిజేత తెలంగాణ :** రాష్ట్రంలో అధికారం కోల్పోయినప్పటి నుంచి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిత్యం కాంగ్రెస్ పార్టీపై సెటైర్లు వేస్తూనే ఉన్నారు. నిత్యం రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఎండగడుతూనే ఉన్నారు. సందర్భం చిక్కినప్పుడల్లా ఆ పార్టీ అగ్రనేతలను కూడా టార్గెట్ చేస్తూ వస్తున్నారు. అందులో భాగంగానే కేటీఆర్ మరోసారి రాహుల్ గాంధీని ట్విట్టర్ వేదికగా టార్గెట్ చేశారు.

గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్ర పర్యటనకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో నిరుద్యోగ యువతను కలిశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. అశోక్ నగర్‌లో అప్పుడు మాట్లాడిన వ్యాఖ్యలను రీ ట్వీట్ చేశారు. కాంగ్రెస్‌పై మరోసారి విరుచుకుపడ్డారు. 'హలో రాహుల్ గాంధీ జీ.. మీరు చెప్పిన ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాల హామీని నమ్మి తెలంగాణ యువత నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 10 నెలలు అవుతోంది. 8 నెలల తర్వాత జాబ్ క్యాలెండర్ విడుదల చేశారు. జాబ్ లెస్ క్యాలెండర్, జీరో ఉద్యోగాల కారణంగా యువత ఆందోళనబాట పట్టారు. మీరు ఎందుకు మళ్లీ హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌కు వచ్చి అదే యువతను కలిసి మీరిచ్చిన హామీలను ఎలా నెరవేరుస్తారో చెప్పొచ్చు కదా' అని సూచించారు.

గతంలో రాహుల్ అశోక్‌నగర్‌లో పర్యటన సందర్భంగా తెలంగాణ యువత దొరల కేసీఆర్ పాలనలో తీవ్ర ఇబ్బందులు పడుతోందని చెప్పుకొచ్చారు. తన అశోక్ నగర్ పర్యటనలో ఇదే స్పష్టమైందని అన్నారు. ఇక .. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, నిరుద్యోగుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అందులోభాగంగానే ఏడాది 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. అలాగే.. టీజీపీఎస్సీని యూపీఎస్సీని పునరుద్ధరిస్తామని భరోసా ఇచ్చారు.

వీటికితోడు యువ వికాసం పథకం కింద రూ.5 లక్షల ఆర్థిక చేయూతనిస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. కాంగ్రెస్‌కు యువత మద్దతుగా నిలవాలని, ఇది నా గ్యారంటీ అని భరోసా ఇచ్చారు. దాంతో అప్పటి రాహుల్ వ్యాఖ్యలను ఇప్పుడు కేటీఆర్ రీ ట్వీట్ చేశారు. జాబ్ క్యాలెండర్‌ను జాబ్ లెస్ క్యాలెండర్‌గా అభివర్ణించారు. అయితే.. కేటీఆర్ ట్వీట్‌కు కాంగ్రెస్ నేతలు ఎలా స్పందిస్తారనేది ఆసక్తికరంగా మారింది. సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేశ్ లేదంటే మరే నేత అయినా స్పందిస్తారా అనేది చూడాలి.

## సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు అయ్యే వరకు విశ్రమించేది లేదు సద్గురు మహదేవ్ స్వామీజీ



**అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి** హైందవ సనాతన ధర్మరక్షణ ప్రత్యేక బోర్డు ఏర్పాటు అయ్యే వరకు విశ్రమించేది లేదని సద్గురు మహాదేవ్ స్వామీజీ స్పష్టం చేశారు. బుధవారం కోరుట్ల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయం సమీపంలో ర్యాలీ ప్రారంభానికి ముందు కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్ కుమార్ హాజరై మీరు చేస్తున్న కార్యక్రమం చాలా చక్కని ఆలోచన అని మద్దతు తెలిపారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర ఆలయం నుండి బయలుదేరిన సనాతన ధర్మ రక్షణ బోర్డ్ ర్యాలీలు ప్రత్యేక గుర్రపు రథం పైన మహాదేవ్ ధర్మపీఠం గుడిమెట్ సద్గురు మహాదేవ్, జగదీశ్వర ఆశ్రమ అధిపతులు జగదీశ్వరానంద గిరి స్వామి, భగవాన్ శ్రీ సత్య నంద మహర్షి ఆశ్రమం చింతకుంట స్వామీజీ విశాఖ తీర్థ స్వామి లకు ప్రత్యేక రథంపై వారిని కూర్చోబెట్టి వేల సంఖ్యలో హైందవులు ర్యాలీగా భారతదేశంలో తప్పకుండా హైందవ సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు కావాలని స్లొగన్స్ తో హైందవ బాంధవులు కాషాయ జెండా చేతబట్టి మెడలో ధర్మ పరిరక్షణ కండువా వేసుకొని గాంధీ రోడ్ గుండా కొత్త బస్టాండ్ వరకు వెళ్లి అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం వారు ప్రసంగించారు. సనాతన ధర్మం ఎంతో ప్రాచీనమైనదని దానిని కాపాడుకునే హక్కు ప్రతి ఒక్క హైందవుడిపై ఉంది అని రాష్ట్రంలో దేశంలో దేవాలయాలకు రక్షణ లేకుండా పోయిందని దేవాలయాల భూములు అన్యాక్రాంతమైపోతున్నాయని ప్రభుత్వాలు మారిన పాలకులు హైందవ జాతి పరిరక్షణ కొరకు కృషి చేయకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయాలలో హైందవులు వేసిన డబ్బులు హైందవులకే చెందాలని ప్రతి దేవాలయంలో పనిచేసేవారు హైందవులే ఉండాలని, మన ధర్మానికి ఎక్కడ ఇబ్బందులు ఎదురైనా ముక్తకంఠంతో అందరూ ఎదురించాలని పిలుపునిచ్చారు. అహింస పరమో ధర్మః ధర్మ హింస తదైవచ ఇంత చక్కని శ్లోకానికి అర్థాన్ని కొంతమంది స్వార్థపూరిత రాజకీయ నాయకులు మార్చివేశారని హైందవ జాతి చాలా శాంతియుతంగా ఉంటుందని కానీ ధర్మానికి ఆపద కలిగినప్పుడు ధర్మ హింస తదైవచ ధర్మాన్ని కాపాడే క్రమంలో ఎలాంటి యుద్ధానికైనా వెనకాడకూడదని అందులోని పరమార్థం ఉందన్న విషయాన్ని గుర్తు చేశారు. మన దేవుళ్ల చేతిలో ఆయుధాలు ఎందుకుంటాయి ఆయుధ పూజ చేస్తాం నరకాసురుని వధిస్తాం ధర్మానికి ఆపద వచ్చినప్పుడు ధర్మ రక్షణ పరిరక్షణ కోసం అవసరం వచ్చినప్పుడు ఆయుధాలను వాడుకోవాలని మన ధర్మంలోని ఉందని పేర్కొన్నారు.

హైందవులందరూ సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు అయ్యేవరకు కలసికట్టుగా పోరాడవలసిన అవసరం ఉందని హైందవ బాంధవులచే ప్రతిజ్ఞ చేయించారు. బస్టాండ్ నుండి ర్యాలీగా రెవెన్యూ డివిజనల్ కార్యాలయం లో హైందవ పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ పరిరక్షణ బోర్డుసనాతన హైందవ పరిరక్షణ కన్వీనర్ వొద్నాల రామారావు మంచాల జగన్, కళల చందు, ఉరుమడ్ల చరణ్, ఇందూరి సత్యం, మిట్టపల్లి వెంకటరమణ, ఉరుమడ్ల వెంకటి, కొత్త సుజిత్, జాగిలం సంజయ్, జగదీష్, సంపత్, సురేష్, సాయి కృష్ణ, అనిల్, అభినవ్, విజయ్, సురేష్, శశి, వేల సంఖ్యలో పాల్గొన్న హైందవులు తదితరులున్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో మూడు ముక్కలైన ట్రాక్టర్..

ఇద్దరు డ్రైవర్లకు తీవ్ర గాయాలు..



**అక్షరవిజేత వరంగల్ :** వర్ధన్నపేట మండలం కట్ర్యాల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఇసుక ట్రాక్టర్‌ను వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దీంతో ట్రాక్టర్ మూడు ముక్కలైంది. ట్రాక్టర్, ఆర్టీసీ బస్సు డ్రైవర్లకు తీవ్ర గాయాలయ్యాయి.

స్థానికులు అందించిన సమాచారంతో ఘటనాస్థలానికి పోలీసులు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఇద్దరు డ్రైవర్లు తీవ్రంగా గాయపడగా, మరో ఐదుగురు ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. డ్రైవర్ల పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆర్టీసీ బస్సు అతి వేగం వల్లే ప్రమాదం జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 30 మంది ప్రయాణికులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

# గండకి చరిత్ర.. అడుగడుగునా కొత్తదనమే



**నేపాల్ లోని ప్రధాన నదులలో ఇది ఒకటి గండకి. పవిత్ర పావన నది.. దీనిని నారాయణి అని కూడా అంటారు. శ్రీమహావిష్ణువు స్వరూపంగా భావించే సాలగ్రామాలు ఈ నది వద్దనే లభిస్తాయి. ఈ నది విషయాలు తెలుసుకుందాం.**

## గండకిగా మరీనా బృందాదేవి

పురాణాల ప్రకారం బృందాదేవి అనే మహిళ గండకీ నదిగా మారింది. బృందాదేవి రాక్షస రాజు అసురనేమికి కుమార్తె. ఆమెను రాక్షసుడు అయినటువంటి జలంధరుడికి ఇచ్చి వివాహం జరిపిస్తారు. బృందాదేవి రాక్షస కుటుంబంలో పుట్టినప్పటికీ విష్ణు భక్తురాలు. విష్ణుపట్ల భక్తి భావంతో మెలిగేది. జలంధరుడి ఆకృత్యాలకు బృందాదేవి పాతివ్రత్యం భక్తి భావమే జరంధరుడుని కాపాడుతుండేది. రాక్షసుడైన జలంధరుడి హింసకాండ పెరిగిపోయింది. ఆకృత్యాలు పెచ్చుమీరాయి. జలంధరుడికి బుద్ధి చెప్పాలని శ్రీమహావిష్ణువ, పరమేశ్వరుడు పూనుకున్నారు. పరమేశ్వరుడు జలంధరుడుతో యుద్ధానికి దిగాడు. బృందాదేవి పాతివ్రత్యం మహిమ కారణంగా సాక్షాత్తు శివుడు కూడా జలంధరుడిని ఏమి చేయలేకపోయాడు. ఇది గ్రహించిన శ్రీ మహావిష్ణువు బృందాదేవి పాతివ్రత్యమే జలంధరుడికి రక్షగా ఉందని గ్రహించి నేను వెళ్లి బృందాదేవి ప్రాతిపత్యానికి భంగం కలిగిస్తానని ఆ సమయంలో నీవు జలంధరుడుని అంతమొందించాలని శివుడికి చెబుతాడు. మహా విష్ణువు అనుకున్నదే తడువుగా జలంధరుడు రూపంలో బృందాదేవి చెంతకు చేరుకుంటాడు. అదే సమయంలో పరమేశ్వరుడు జలంధరుడిని అంతమొందిస్తాడు. అయితే జరిగిన మోసాన్ని బృందాదేవి గ్రహిస్తుంది. శ్రీమహావిష్ణుపై ఆగ్రహంతో ఊగిపోతుంది. కాస్త జాలి లేకుండా, శిలలా ప్రవర్తించి నా భర్త మరణానికి కారణమయ్యాయ్యావు కాబట్టి కఠిన పాశానానివి కమ్మని శపిస్తుంది. అప్పుడు శ్రీమహావిష్ణువు ఆమెను శాంతింపచేస్తాడు. నీవు లక్ష్మీదేవి అంశవు. నీ పాతివ్రత్యానికి కలంకం అంటదు. నీ శరీరం నదీ ప్రవాహంగాను, శిరోజాలు పవిత్రమైన తులసి మొక్కలుగాను మారి అందరి పూజలను అందుకుంటావు అని వరం ఇస్తాడు. ఆ విధంగా బృందాదేవి గండకీ నదిగా మారుతుంది.

## మరో కథనం.. ప్రకారం

గండకీ నదికి మరో కథనం ఉంది. గండకి అనే ఓ మహిళ వేశ్య. ఆమెతో ఎంతోమంది ధనవంతులు, రాజులు కలిసేవారు. ఆమెతో కలిసిన వారు గొప్ప ధనవంతులు అయ్యే వారట. ఆ కారణంతో ఎంతోమంది ఆమెతో ఒక్కరోజైనా గడపాలని కోరుకునే వారట. అయితే గండకి కేవలం మంచి ప్రవర్తన కలిగినటువంటి వారితోనే సంఘమించేది. అయితే ఆమె ఏ వ్యక్తితో అయితే సంఘమించాలి అనుకుంటుందో ఆ వ్యక్తిని తన భర్తగా భావించేదట. ఆ వ్యక్తి ఏమి చెప్పినా చేసేదట. ఒక్కరోజు ఆ వ్యక్తిని తన భర్తగా భావిస్తూ ప్రతి పనిని చేసేదట. వేశ్య వృత్తిలో సైతం ఆమె తన నియమాలను అనుసరించేదట. ఆమెతో గడపాలనుకునే వారికి ఒకరోజు ముందుగానే ఆమె వారికి మాట ఇచ్చేదట. అయితే ఇదంతా గమనించిన శ్రీమహావిష్ణువు ఆమెను పరీక్షించాలనుకున్నాడు. ఆమెతో గడపడం కోసం ఓ సాధారణ వ్యక్తిగా మారి గండకీ వద్దకు వస్తాడు. అయితే ఆయనను అంగీకరించిన గండకి తన భర్తగా భావిస్తుంది. అయితే ఆ వ్యక్తి ముందుగా స్నానం చేసి తనకి రుచికరమైన భోజనం వండి పెట్టాలని చెబుతాడు. అదేవిధంగా గండకి తను చెప్పిన ప్రతి పని చేయాలనుకుంటుంది. ముందుగా స్నానం ఆచరించి రుచికరమైన భోజనం వండుతుంది. తర్వాత ఆయనకు స్నానం చేపించడానికి దుస్తులను తీయగా ఆ వ్యక్తి ఒంటినిండా పుండ్లు ఉంటాయి. అయినప్పటికీ గండకి అసహ్యాంచుకోదు. తనను తన భర్తగా భావించి స్నానం చేపిస్తుంది. ఆ వ్యక్తి చేతుల నిండా పుండ్లు ఉండడంతో భోజనం కూడా తినలేక పోతాడు. అప్పుడు ఆమె తన భర్తగా భావించి తనకు భోజనం తినిపిస్తుంది. అనంతరం ఆమెతో గడిపే సమయం కూడా లేకుండా ఆ వ్యక్తికి జ్వరం వస్తుంది. ఆ రోజంతా అతనికి సేవలు చేస్తూ కూర్చుంటుంది. అదే రోజు రాత్రి ఆ వ్యక్తి మరణిస్తాడు. అప్పటివరకు తన భర్తగా అనుకొన్నది కాబట్టి గండకి అతనితోపాటు తాను కూడా మరణించడానికి సిద్ధమవుతుంది. సతీసహగమనం చేయడానికి సిద్ధమవుతుంది. ఆ వ్యక్తి కాలుతున్న కట్టెలపై తాను కూడా పడబోతుంది. అంతలో శ్రీమహావిష్ణువు ప్రత్యక్షమవుతాడు. ఇదంతా తన లీలగా చెబుతాడు. ఒక వేశ్య అయినటువంటి తనకు శ్రీమహావిష్ణువు దర్శనం కలిగిందని గండకీ ఎంతో సంతోషిస్తుంది. అప్పుడు శ్రీమన్నారాయణ ఇలా అంటాడు. నీవు చేసే వృత్తి నియమ, నిబంధనలతో ఆచరిస్తున్నావు. నీ విధానాన్ని నేను మెచ్చాను. అందుకే నీకు ఇటువంటి పరీక్ష పెట్టాను. నీకు ఏ వరం కావాలో కోరుకో అంటాడు. అప్పుడు శ్రీమహావిష్ణువుని గండకి తన కడుపులో జన్మించాలని కోరుతుంది. సరే నీ వరము నేను తీరుస్తాను. వచ్చే జన్మలో నీవు నదిగా జన్మిస్తావు. నేను నీ గర్భంలోనే శిలలుగా ప్రతిరోజు పుడతాను. అని వరం ఇస్తాడు. ఆ విధంగా గండకీ నది వచ్చినట్టు పురాణాలు చెబుతున్నాయి. ఆ గండకీ నదిలో వచ్చే శిలలే సాలగ్రామాలు. నిత్యం శ్రీమహావిష్ణువు గండకి నదిలో పుడుతున్నట్లుగా పురాణాలు చెబుతున్నాయి.

## సాలగ్రామాలు లభించేది ఇక్కడే

గండకి నది గర్భంలోనే పవిత్ర సాలగ్రామాలు పుడతాయి. సాక్షాత్తు శ్రీ మహా విష్ణువే సాలగ్రామాలుగా హిందూ ప్రజలు భావిస్తారు. వైష్ణవులు సాలగ్రామాన్ని సాక్షాత్తు విష్ణు స్వరూపంగా భావిస్తూ వెండి, కంచు పాత్రల్లో దుప్పి చర్మంతో కప్పి భక్తి భావంతో ఆరాధిస్తారు. ఈ సాలగ్రామ శిలలను "వజ్ర కీట" అనే ఒక జీవి తన పంటితో తొలచి అందులో నివసిస్తుందట. ఈ సాలగ్రామాలు నలుపు రంగులో నునుపుగా ఉంటాయి. తాబేలు నోరు తెరిచిననటువంటి రూపంతో కనిపిస్తాయి. దానిలో శ్రీమహావిష్ణువు దర్శనం ఇస్తారు. శ్రీ మహావిష్ణు రూపాలైనటువంటి ప్రతి ఆలయంలో ఈ సాలగ్రామాలు ఉంటాయి. గండకీ నది నుండి వైష్ణవులు, బ్రాహ్మణులు ఎంతో భక్తిగా పూజా కార్యక్రమాలు నిర్వహించి సాలగ్రామాలను తీసుకువచ్చి శ్రీమహావిష్ణువు ఆలయాల్లో కొలువు తీర్చి పూజ కార్యక్రమాలను నిర్వహిస్తారు. కొందరు తమ ఇళ్లల్లో కూడా వీటిని పూజ గదిలో ఏర్పాటు చేసిప్రతిరోజు పూజలు నిర్వహిస్తారు. ఈ సాలగ్రామాల్లో శంకు, చక్రాలు దర్శనమిస్తాయి.

## గండకీ జన్మస్థానం

గండకీ నది గంగా నదికి ఉపనది. హిమాలయాల్లోని నేపాల్ టిబెట్ సరిహద్దుల్లో ముస్తాంగ్ దగ్గర సముద్రమట్టానికి 309 మీటర్ల ఎత్తులో ఉద్భవించిన నది. బీహార్లోని పాట్నా సమీపంలో సోనేపూర్ వద్ద గంగలో కలుస్తుంది. ఈ నది గంగా నదిలో సంఘమించే వరకు ఈ నది ఒక్కొక్క పేరును సంతరించుకుంటుంది. ప్రతి మలుపులలో కొత్త నదితో కలవడం అలా కొత్త పేర్లు సొంతం చేసుకోవడం దీని ప్రాముఖ్యత. డిబేట్ సరిహద్దుల్లో ముస్తాంగ్ దగ్గర నూరుజు సర్జు అనే సరస్సులు కలవడంతో ముస్తాంగ్ కోలా అని పిలవబడే ఈ నది అక్కడనుండి వాయువ్యదిశగా ప్రవహించి కట్టువేని వద్ద ముక్తి ధామం వద్ద కలవడం ద్వారా కాళీ గండకీగా పేరుపొందుతుంది. ప్రవాహంలో అత్యంత లోతైన నది కాళీ గండకి. అక్కడ నుండి దక్షిణ దిశగా ప్రవహించి ధవళగిరి, అన్నపూర్ణ శిఖరాలు దాటి గడేశ్వర్, మెక్సికోలీ దగ్గర కోటి కోలం అన్న పేరుతోను, రుద్రవీణ దగ్గర బడి గార్డ్ అన్న పేరుతోను, హిమాలయ చివరగా త్రిసూలి అన్న ప్రాంతం వద్ద గండకీగా స్థిరపడింది. ఇలా ఎన్నో నదులతో కలిసిన తనకు ఇష్టమైనవి మాత్రం ఏడే నదులట. అందుకే దీనిని సప్త గండకీ గా కూడా అంటారు.గండకీ నది స్థిరత్వం లేకుండా అడ్డదిడ్డంగా ప్రవహిస్తుంది. వేగంగా ప్రవహిస్తుంది. అందుకే దీని నుండి వ్యాపార మార్గాలు కొనసాగించలేరు. కానీ విద్యుత్ తయారీకి ఈ నది నీటిని ఎక్కువగా ఉపయోగిస్తారు.

## గండకీ వద్ద ప్రముఖ క్షేత్రాలు

గండకి నది తీరంలో ప్రధానంగా చెప్పుకునే పుణ్యక్షేత్రం ముక్తి ధామ్. ఈ క్షేత్రం ఇటు హిందువులకు అటు బౌద్ధులకు అత్యంత ముఖ్యమైన క్షేత్రం. శ్రీమహావిష్ణువు బృందాదేవికి ఈ ప్రదేశం వద్ద మోక్షాన్ని ప్రసాదించాయని పురాణ కథలు చెబుతున్నాయి. కావున ఇది ముక్తిదామ్ గా పేరుంది. ఆలయంలోని స్వామిని హిందువులు ముక్తినాథుడుగా కొలుస్తారు. బౌద్ధులు అవలోక్తేశ్వరుడు గా కొలుస్తారు. వైష్ణవులకు ఈ ప్రదేశం అత్యంత ముఖ్యమైన పుణ్యక్షేత్రం. మరొకటి వాల్మీ నగర్. వాల్మినగర్ గండకి నది తీర్థ క్షేత్రాలలో చెప్పుకోదగిన ప్రాంతం. ఇది రామాయణ ఇతిహాసంతో ముడిపడిన ప్రాంతం. ఈ ప్రాంతంలోనే వాల్మీకి మహర్షి ఆశ్రమం ఉండేదట. ఇక్కడే లవ కుశలు జన్మించారట. సీతాదేవి గర్భవతిగా ఉన్నప్పుడు శ్రీరాముడు ఈ ప్రాంతంలోని వదిలి వెళ్ళడంతో ఆమె వాల్మీకి మహర్షి వద్ద ఆశ్రయం పొందిందనేది పురాణ గాథ.

## తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్ గా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన

**-వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అశోక్ ముదిరాజ్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్ గా మాజీ మంత్రి రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డిని నియమిస్తున్నట్లు అక్టోబర్ 4 న సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అందుకు సంబంధించి ఉత్తర్వులను కూడా జారి చేసింది. దీంతో ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి బుధవారం ఉదయం 10:30 కి శాసన మండలి లోని తన ఛాంబర్ లో చీఫ్ విప్ గా బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అశోక్ ముదిరాజ్ పాల్గొని పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎస్సీ వర్గీకరణ తర్వాతే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

**-డీఎస్సీ నియామకాలు రద్దు చేయాలి**

**-ఎమ్మార్పీఎస్ టిఎస్ నాయకులు దేవులపల్లి రాజేందర్ మాదిగ**



**అక్షర విజేత,నంగునూర్:-** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ పూర్తి చేసిన తర్వాతే రాష్ట్రంలో ఆయా ఉద్యోగ నోటిఫికేషన్ భర్తీ చేపట్టాలని. నంగునూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి దేవులపల్లి రాజేందర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూగత30 సంవత్సరాల నుంచి ఎమ్మార్పీఎస్ చేసిన పోరాటాలు అమరుల ప్రాణ త్యాగాల వల్లనే సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని ఎస్సీ వర్గీకరణ ఆయా రాష్ట్రాలు చేపట్టుకోవచ్చని తీర్పునిచ్చిందని గుర్తు చేశారు ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన రోజే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ చేపడుతామని మాట్లాడాలని తెలిపారు అయితే తీర్పు వచ్చే ఇప్పటికి 2నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు కేవలం ఒక కమిటీ వేయడం జరిగింది తప్ప వర్గీకరణ పై ఎటువంటి పురోగతి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం ఆయా ఉద్యోగాల నోటిఫికేషన్లు ఫలితాలుఇస్తున్నారని నియామకాల ప్రక్రియ వేగవంతం చేస్తున్నారని. కానీ వర్గీకరణ పై ఒక అడుగు కూడా ముందు పడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణ చేపట్టకుండా రాష్ట్రంలో ఉద్యోగాలు భర్తీ చేపడితే మాదిగ మాదిగ ఉపకులాలకు తీవ్ర అన్యాయం చేసిన వారు అవుతారని డిమాండ్ చేశారు గతంలో ఇచ్చిన నోటిఫికేషన్లకు ఎగ్జామ్ నిర్వహించి ఫలితాలు ప్రకటించినియమకాలుచేపట్టకుండా ఉన్న ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ ఎస్సీ వర్గీకరణ అమలయ్యే విధంగా ఆర్డినెన్స్ తీసుకొచ్చే విధంగా చూడాలని కోరారు లేకుంటే ఆయనోటిఫికేషన్ రద్దుచేసి రీ నోటిఫికేషన్ఇవ్వాలనిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకున్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు లేకుంటే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారుఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల నర్సింలు, మండల అధికారి ప్రతినిధి దేవులపల్లి కృష్ణ, దేవులపల్లి కర్ణాకర్, కందికట్ల కిషన్, నాగిళ్ల రవీందర్, దమ్మగల బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## ది రాక్ స్టార్ యూత్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్న రాత్రుల్లో భాగంగా కుంకుమార్చన, లక్ష్మీ గణపతి దుర్గాదేవి హెూమం



**అక్షర విజేత నంగునూరు:-** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలోని మహంకాళి అమ్మవారి గుడి సన్నిధిలో శ్రీదేవి శరన్న నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజు బుధవారం రోజు అమ్మవారు సరస్వతి దేవి రూపంలో దర్శనం ఇవ్వడం జరిగింది గ్రామ మహిళలతో సామూహిక కుంకుమార్చన, అనంతరం గణపతి హెూమం, లక్ష్మీ గణపతి హెూమం దుర్గాదేవి హెూమం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇక ఈ కార్యక్రమంలో ది రాక్ స్టార్ యూత్, రెడ్డి సంఘం సభ్యులు ఆలయ పురోహితుడు బ్రహ్మచారి మాట్లాడుతూకుంకుమార్చన, హెూమంచేయడంద్వారాసంసారికజీవితంలోఆటంకాలుతొలిగిపోవడంసమస్యలనుండిబయటపడడం,సుఖ శాంతులతో ఉంటారని వ్యాపార రంగంలో ఉద్యోగరీత్యా వ్యవసాయ పరంగా, దినదిన అభివృద్ధి చెందుతారని అన్నారు ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు రాక్ స్టార్ సభ్యులు గ్రామం మహిళలు చిన్నారులు భక్తులు పురోహితులు తదితరులు పాల్గొన్నారు

## అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని దుర్గామాత మండపాలను దర్శించుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్



**అక్షర విజేత పటాన్చెరు** దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీలవాసులు ఈరోజు పెద్ద ఎత్తున శ్రీదేవి నవరాత్రులు నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమని ఆ అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండి చల్లగా ఉండేలా చూడాలని ఆ అమ్మవారిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నామని తెలిపారు. అనంతరం వివిధ మండపాల నిర్వాహకులు మరియు ఉత్సవ కమిటీ సభ్యులు మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ మరియు ఇంద్రేశం జ్ఞానేశ్వర్, సుధాకర్, శ్యామ్ లను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాలనీల వాసులు, ఉత్సవ కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నాడు నిరుపేద గృహిణి నేడు పంతులమ్మ

**అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని రెబ్బెన మండలం తక్కళ్లపల్లి గ్రామానికి చెందిన నంది కళావతి బొందయ్య కుమార్తె నంది మంజుల ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు.నిరుపేద కుటుంబమైనా మంజుల చిన్నప్పటి నుండి చదువుపై ఆసక్తితో పేదరికాన్ని సైతం అనుచుకొని సంకల్ప దీక్షతో నేడు డీఎస్సీ ఫలితాలలో ఎస్జిటీ 62వ ర్యాంక్ సాధించి ప్రభుత్వ ఉద్యోగానికి అర్హత సాధించింది. తన భర్త పిడుగు వెంకటేష్ సహకారంతోనే ఈ విజయాన్ని సాదించగలిగానని ఆడపిల్లకి భర్త మీద ఉన్న గౌరవాన్ని చాటుకుంది. మంజుల విజయానికి కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థులు కూడ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



## ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



**అక్షర విజేత పటాన్చెరువు** దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జేపీ కాలనీలో గల శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం చతుర్థ వార్షికోత్సవ కళ్యాణం మహోత్సవానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎంఎల్ఏ జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకటేష్, ఆలయ కమిటీ ప్రతినిధులు శ్రీధర్ చారి, చంద్రశేఖర్, వడ్ల కాలప్ప, దయానంద్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి



**అక్షరం విజేత నంగునూరు:-** ఓబులాపూర్ గ్రామానికి చెందిన జక్కుల ఎల్లయ్య తండ్రి బక్కయ్య వయసు 38 సంవత్సరాలు బుధవారం ఉదయము 9 గంటల సమయంలో తన ఊరిలోని కొత్తచెరువు వద్దకు తన అన్న కొడుకు భాను కు ఈత నేర్పడానికితీసుకెల్లగా ప్రమాదవశాత్తు జక్కుల ఎల్లయ్య చెరువులో పడి చనిపోయినాడు అని తన తల్లి చెక్కుల ఎల్లవా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం అయ్యింది

## అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు శుభాకాంక్షలు

**-స్వదేశాగమనం చేసిన శాసనసభాపతికి సన్మానం**

**-గుడుపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిగుర్లపల్లి బందయ్య**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** స్వదేశాగమనం చేసిన వికారాబాద్ ఎమ్మెల్యే, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపామని గుడుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిగుర్లపల్లి బందయ్య అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో గల (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం) ప్రజా భవన్ లో వికారాబాద్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసి శాలువా కప్పి, పూలమాలాంకృతము చేశామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని చిగుర్లపల్లి బందయ్య మాట్లాడుతూ శాసనసభాపతి అమెరికా పర్యటనలో చేసిన పలు రాష్ట్ర ఉపయోగ కార్యక్రమాల గురించి వివరించారని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి అమెరికా పారిశ్రామికవేత్తలు తెలంగాణ రాష్ట్ర శ్రేయోభిలాషులు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపారని తెలిపారని అన్నారు. శాసనసభాపతిని కలిసిన వారిలో వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని గుడుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రామకృష్ణారెడ్డి, జమీరుద్దీన్, భీమ్ రెడ్డి, కృష్ణారెడ్డి, జహీరుద్దీన్, తదితరులు ఉన్నారు.

## చేగువేరా ఆశయ సాధనకు పోరాడుదాం: సిపిఐ.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** ప్రపంచ విప్లవయోధుడుచేగువేరా కలగన్న ధనిక పేదలేని లేని సమ సమాజ ఆశయ సాధన కోసం పోరాడాలని సిపిఐ జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. చేగువేరా 57వ వర్ధంతిని బుధవారం వనపర్తి సిపిఐ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాని కార్యదర్శి గోపాలకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు యత్తం మహేష్ మాట్లాడారు. అర్జెంటీనాలో పుట్టి డాక్టర్ విద్య చదివి సమాజానికి వైద్యం చేయాలని భావించిన మహాయోధుడు చేగువేరా అన్నారు. క్యూబా పోరాటంలో స్వాతంత్రం సాధించారన్నారు. క్యూబాప్రభుత్వంలో మంత్రిగా పనిచేస్తూ భారత దేశంలో పర్యటించారన్నారు. ఆయన గెరిల్లా పోరాటాలు ప్రపంచ ప్రసిద్ధి చందాయన్నారు. అర్జెంటీనాలో పుట్టిన చేగువేరా ఆయన సమన్నత ఆశయాల కోసం జరిపిన పోరాటంలో ప్రపంచ విప్లవ యోధుడుగా మారారన్నారు. సిపిఐ జిల్లా నాయకులు పి కళావతమ్మ, రమేష్, గోపాలకృష్ణ, పృథ్వినాదం, విష్ణు, చందు, జయమ్మ, శిరీష, లక్ష్మీనారాయణ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య విషయంలో యాది మరిచిన అధికారులు ..!!

- **వెంకంపాహాడ్ గ్రామం లో పరిశుభ్రత శూన్యం**
- **దోమల వ్యాప్తితో ప్రజలకు ఇబ్బందులు**
- **వీధిలైట్లు లేక చీకట్లో ఇబ్బందులు**
- **స్పెషల్ ఆఫీసర్ లను నియమించిన ఫలితం శూన్యం**



**అక్షర విజేత మరిపెడ:-** మరిపెడ మండలం వెంకంపాహాడ్ గ్రామం లో వీధిలైట్లు లేక 3 నెలలుగా ఇబ్బందులు పడుతున్నారు . చీకట్లో ఇంటి నుంచి బయట కు అడుగు వేయాలి అంటే బయంగా ఉంది అన్ని అసలే వర్షాకాలం పాములు తెల్లు ఎక్కడ వచ్చి కరుస్తాయో అన్ని గ్రామస్తులు భయబ్రాంతులకు గురి అవుతున్నారు. చిన్న పిల్లలు సైతం ఉన్నారు అన్ని గ్రామస్తులు మండిపడుతున్నారు. గ్రామం లో ఎలాంటి పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడంలేదు గ్రామం లో ఎస్సీ కాలని లో గ్రామ పంచాయితీ ట్రాక్టర్ లోని చేత గత 20 రోజులు గా చెత్త అలానే నిలువ ఉండడం తో అదులో నుంచి గాలికి వచ్చే మురుగుడు వాసనకు ఇంట్లో కీ చేరుతుంది . ఆ వాసనకు అన్నం తిన్నలేకపోతునం అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . ట్రాక్టర్ లో ఉన్న చేత వల్ల దోమలు చేరి ఆరోగ్యానికి హాని కలగజేస్తున్నయి.అలానే మురికి సైడు కాలువలు పూడిక తీయక అందులో మట్టి చేరి మురికి నీరు ఎక్కడిఅక్కడే ఆగి ఆ ప్రదేశాలలో దోమలు ఎక్కువగా పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.ఎక్కువగా ఈ వర్షాకాలం సమయంలో దోమలు ఎక్కువగా వ్యాప్తి చెంది టైఫాయిడ్ మలేరియా లాంటి సీజనల్ జ్వరాలు ఎక్కువగా వ్యాపించే అవకాశం ఉంది. సర్పంచుల పదవీకాలం ముగియకముందైన అప్పుడప్పుడు బ్లీచింగ్ పౌడర్ గాని దోమల నివారణకు స్ప్రేలు గాని చేసేవారు. సర్పంచుల పదవీకాలం ముగిసి దాదాపు నెలలు గడుస్తున్న గ్రామం లో ఇప్పటివరకు ఎటువంటి బ్లీచింగ్ పౌడర్లు గాని దోమలు నివారించడానికి ఎలాంటి మందులు గాని స్ప్రే చేయలేదని తమ బాధ్యతలు చేపట్టిన స్పెషల్ ఆఫీసర్ గ్రామపంచాయతీ అధికారులు ఎవరు కనీసం పట్టించుకున్న దాఖలు లేవని గ్రామం లో చెప్పుకోవచ్చే అధికారులే ప్రజల ఆరోగ్యాలను పట్టించుకునే పరిస్థితి లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా గ్రామాలలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టి వీధిలైట్లు పెట్టించాలి అని ప్రజలకు అనారోగ్యాల భారిన పడకుండా కాపాడాలని కోరుకుంటున్నారు.

## ప్రధానోపాధ్యాయుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**అక్షర విజేత మరిపెడ:-** ఇటీవల మరణించిన మరిపెడ ప్రాథమిక పాఠశాల యల్.యఫ్.యల్ ప్రధానోపాధ్యాయులు బానోత్ హరి చిత్రపటానికి పిఆర్టీయూ మరిపెడ మండల శాఖతో కలిసి నివాళి అర్పించి,వారి కుటుంబ సభ్యులకు,పిఆర్టీయూ సంక్షేమ నిధి నుంచి లక్ష రూపాయల చెక్కును జిల్లా సంఘ అధ్యక్షులు సంకా బద్రి నారాయణ,ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంకా బద్రీనారాయణ మాట్లాడుతూ పిఆర్టీయూ రాష్ట్ర సంఘ అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి ఉపాధ్యాయుల సంక్షేమం కోసం క్రియాశీల సభ్యులు ఏదైనా కారణం చేత మరణిస్తే వారి కుటుంబాలకు లక్ష రూపాయలు ఇవ్వాలని తలంపుతో ఏర్పాటు చేసిందే ఈ సంక్షేమ నిధి అని అన్నారు. అనారోగ్యంతో మరణించిన బానోత్ హరి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మన ధైర్యం కల్పించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ మండల శాఖ అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్,మాజీ మండల శాఖ అధ్యక్షులు వెరమరెడ్డి నర్సిరెడ్డి,గుగులోత్.వెంకన్న, మరిపెడ సముదాయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ అనంతరావు,సంఘ బాధ్యులు దోమల. లింగయ్య,సునీల్, కరుణాకర్,సరోజ,సృజన,జి.వెంకన్న,గుండ్ల.వెంకన్న,యాదగిరి,రవి,మంగీలాల్,నామా,నగేష్,రాంజీ, వెంకటేశ్వర్లు,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# బద్దిపడగ గ్రామానికి చెందిన వ్యక్తి వేముల కొండల్ రెడ్డి కనబడలేదు

**- మిస్సింగ్ కేసు నమోదు రాజగోపాల్పేట ఎస్ఐ ఎండి ఆసిఫ్**



**అక్షర విజేత నంగునూరు:-** నంగునూర్ మండలం బద్దిపడగ గ్రామానికి చెందిన వేముల కొండల్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి, వయసు 48 సంవత్సరాలు, వృత్తి వ్యవసాయం గత కొద్ది రోజుల నుంచి పిడ్స్ రోగంతో బాధపడుతున్నాడు.దీనికోసం మందులు వాడటం వలన మతిస్థిమితం కోల్పోయినాడు, నిన్న అనగా తేదీ 8 10 2024 నాడు ఉదయం బావి దగ్గరికి వెళ్ళొస్తానని ఇంట్లో చెప్పి, వెళ్లి ఇంత వరకు తిరిగి రాలేదు. దానితో అతని కొడుకు వేముల లోకేష్ రెడ్డి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్టు ఎస్సై రాజగోపాల్పేట తెలిపినారు

# మరిపెడ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్



**అక్షర విజేత మరిపెడ:-** మరిపెడ పోలీసు స్టేషన్ రికార్డులను, పరిసరాలను తనిఖీ చేశారు. 5 ఎస్ ఇంప్లిమెంటేషన్ విధానాన్ని పరిశీలించారు. యస్.హెచ్.ఒ, సిబ్బందితో మాట్లాడుతూ...

పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి సస్పెక్ట్, హిస్టరీ షీటర్ ల కదలికలను చెక్ చేయాలని, యాక్టివ్ గా ఉన్నటువంటి వారందరూ ఎలాంటి కార్యకలాపాలు చేస్తున్నారో చెక్ చేయాలన్నారు.

అలవాటుపడిన నేరస్తుల షీట్ ఓపెనింగ్ కోసం ప్రపోజల్స్ పంపాలని ఎస్.హెచ్.ఓ కు సూచించారు. దీర్ఘ కాలంగా పెండింగ్లో ఉన్న ఎన్.బి.డబ్ల్యు లు త్వరగా ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా ప్రత్యేక టీం ఏర్పాటు చేసి ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా చూడాలని సూచించారు.సిబ్బంది ప్రతి ఒక్కరు తమకు కేటాయించిన విధులను బాధ్యతయుతంగా నిర్వర్తించాలని సూచించారు.తరచూ జరుగుతున్న సైబర్ నేరాల గురించి ఆయా గ్రామాలలో కాలనీలలో, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జిల్లా ప్రజను ఉద్యేశించి మాట్లాడుతూ.. సైబర్ నేరాలకు గురి అవుతున్న వారిలో అధికంగా విద్యావంతులే ఉంటున్నారు అని, అత్యాశకు పోయి అనవసర లింక్ లు ఓపెన్ చేయకూడదని, ఆన్లైన్ లో అపరిచితులతో పరిచయాలను దూరంగా ఉండాలని సూచించారు.

సైబర్ నేరాలకు గురైనట్లైతే 1930 లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ https://cybercrime.gov.in నందు కాని ఫిర్యాదు చేయాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో డ్రగ్ నిర్మూలనకు జిల్లా పోలీసు శాఖ తరపున ప్రత్యేక చొరవ తీసుకోవడం జరుగుతుంది అని, జిల్లాలో మాదక ద్రవ్యాల ఆనవాళ్లు ఉన్న,, అక్రమ రవాణా చేసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రాజ్ కుమార్ గౌడ్ ఎస్ఐలు బోలగాని సతీష్ గౌడ్ సంతోష్ ఎస్సై ఉన్నారు .

# మాజీ చైర్మెన్లను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**అక్షరవిజేత నర్సింహులపేట** శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ మాజీ చైర్మెన్ మిరియాల వెంకన్న గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారని తెలిసి డోర్నకల్ మాజీ శాసనసభ్యులు డి ఎస్ రెడ్యానాయక్ మాజీ చైర్మన్ ఇంటికిస్వయంగా వెల్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని పరామర్శించడం జరిగింది. అదేవిధంగా కొద్దిరోజుల క్రితం యాదృచ్ఛికంగా కాలుజారిపడి చెయ్యి విరిగినటువంటి మాజీ చైర్మన్ బొల్లం రమేష్ ను స్వగృహంలో కలిసి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో నర్సింహుల పేట, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొండబత్తిని జగదీశ్వర్, మాజీ సర్పంచ్ బండ బిక్షం రెడ్డి, దేవాలయ మాజీ ఛైర్మెన్ కొత్త రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు సంకపల్లి నర్సింహా రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కర్ల నాగన్న,బిఆర్ఎస్ మాజీ యూత్ అధ్యక్షులు సురేష్,బండి రమేష్, మాజీ వార్డ్ నెంబర్ మదార్, వడ్డేపల్లి మల్లికార్జున్ ఇర్రి రామస్వామి,అంకం రామకృష్ణ, లక్ పతి, నర్సింహా నాయక్, బొజ్జన్నపేట మాజీ ఎంపీటీసీ, ఇసంపల్లి అనిల్ మొదలగు వారు పాల్గొన్నారు

అనంతరం అక్కిరాల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ అలువాల నవీన్ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి వేసిన మిరపపంటల మరియు ఇతర పంటల యొక్క దిగుబడి వివరాలను తెలుసుకున్నారు

# బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ప్రమాణ స్వీకారం : జ్యోతి అల్వాల్ రెడ్డి.



**అక్షర విజేత: జడ్చర్ల:** మహబూబ్నగర్ జిల్లా బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా ప్రమాణ స్వీకారం చేసిన జ్యోతి అల్వాల్ రెడ్డి , వైస్ చైర్మన్ రాజు గౌడ్, 12 మంది డైరెక్టర్లు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా హాజరైన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్ల కొత్వాల్ మహబూబ్ నగర్ మార్కెట్ చైర్మన్ అనిత రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ల 12 మంది డైరెక్టర్లను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ

మార్కెట్ కి ధాన్యం తీసుకొని వచ్చిన రైతులకు మంచి సేవలు అందించాలని కోరారు. ధాన్యం కొనుగోలు లో ఎలాంటి అవకతవకలు జరగకుండా రైతులకి సరైన పరిపాలన అందించాలని సూచించారు. మార్కెట్ యార్డ్ లో రైతులకి అన్ని సౌకర్యాలు కల్పిస్తూ వారికి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అన్నారు. నూతన పాలకమండలి మార్కెట్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమానికి మహబూబ్నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ అభిమానులు యువకులు మిడ్జిల్ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనినూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులకు అందరికీ అభినందనలు తెలియజేసినారు.

# అమ్మవారి దయతో గ్రామ ప్రజలంతా ఆయు ఆరోగ్యాలు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలి

**-రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు వెల్ఫేర్ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి**



**అక్షర విజేత నంగునూర్:-** నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో శ్రీదేవి శరన్నవరోత్సవాలు సందర్భంగా రెడ్డి సంఘం రాక్ స్టార్ యూత్ అసోసియేషన్ హనుమాన్ సేవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత అమ్మవారి లను, మహంకాళి అమ్మవారిని రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు వెల్ఫేర్ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి దర్శించుకోవడం జరిగింది హనుమాన్ సేవ సమితి ఆధ్వర్యంలో చల్లారం వెంకట కృష్ణారెడ్డి, గంగసాని భాస్కర్ రెడ్డి ల సహకారంతో చేయడం అన్నదాన కార్యక్రమం,సప్తశతి చండీ యాగం, రాక్ స్టార్ యూత్ అసోసియేషన్ రెడ్డి సంగం ఆధ్వర్యంలో కుంకుమార్చన గణపతి, దుర్గాదేవి హెూమం పలు పూజ కార్యక్రమాలు చేయడం జరిగింది చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు వెల్ఫేర్ ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల గ్రామ ప్రజలందరికీ పాడిపంటలతో సంతోషంగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లతా కృష్ణ, టిఆర్ఎస్ నాయకులు పరశు రాములు , రెడ్డి సంఘం అధ్యక్షులు చల్లారం రాజశేఖర్ రెడ్డి రాక్ స్టార్ యూత్ సభ్యులు, హనుమాన్ సేవా సమితి సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిది

**-శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** వికారాబాద్ మండల పార్టీకి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశామని వికారాబాద్ ఎమ్మెల్యే, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రజా భవన్ లో వికారాబాద్ ఎమ్మెల్యే శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్ మండలానికి చెందిన చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సీఎంఆర్పిఎఫ్ చెక్కులు 15 కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు 14 మొత్తం 29 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభాపతి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిదని కొనియాడారు ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సహకారం అందించడమే లక్ష్యంగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండలానికి చెందిన రెవెన్యూ అధికారులు, మైలార్ దేవారంపల్లి గంగులు యాదవ్ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ఏ అధ్యక్షుడు అనంతరెడ్డి గొట్టిముక్కల శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టాలు ఇచ్చిన పొజిషన్ చూపాలే..

**-16 ఏళ్లు అయినా పేదలకు న్యాయం జరగాలే. -సిపిఎం పార్టీ ఆధ్వర్యంలోఎమ్మెల్యేకు వినతి.**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో 16 సంవత్సరాల క్రితం నిరుపేదలకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చి పొజిషన్ చూపీయకుండా పాలకులు అధికారుల నిర్లక్ష్యం చేశారని . నిరుపేదలు తీవ్ర అన్యాయం జరిగిందని పొజిషన్ చెప్పకపోవడంతో నిరుపేదలు ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు బుధవారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జబ్బర్ మాట్లాడుతూ. ప్రభుత్వాలు మారిన పేదలకు న్యాయం జరగడం లేదని ఇప్పుడైనా ఎమ్మెల్యే స్పందించి నిరుపేదలకు ఇచ్చిన పట్టాలను పొజిషన్ చూపాలని డిమాండ్ చేశారు. నిరుపేదలు ఇంటి కిరాయి చెల్లించలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదల ఇళ్ల స్థలాల కొరకు అనేక మార్లు అధికారులకు ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లిన సమస్య పరిష్కారం జరగలేదని. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి ప్రజా సమస్యలను ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చి పొజిషన్ చూపాలని. వెంటనే సమస్యను పరిష్కరించి పేదలకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్ రాజు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీఎస్ గోపి భారతీయుడు రాములు సామెల్ వెంకటేష్ కృష్ణయ్య లబ్బిదారులు తదితరులు పాల్గొన్నారు

# అవినీతిపరుడు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్

-అక్రమాలు లే అవుట్ లకు మద్దతు పలికి.

-నాలుగున్నర ఏండ్లు లేని వీధిలైట్లు.

-ఇప్పుడు గుర్తుకొచ్చి ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం సిగ్గుచేటు.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** వనపర్తి జిల్లా మున్సిపాలిటీ నాలుగున్నర సంవత్సరాలు వైస్ చైర్మన్ గా కొనసాగుతూ. వీధి లైట్లు వేయాల్సిన మీరు వీధిలైట్లు లేవని ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం. సిగ్గుచేటు అని అఖిలపక్ష ఐక్యవేదిక సతీష్ యాదవ్ తీవ్రస్థాయిలో విమర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి ప్రజలు గమనిస్తున్నారని నాలుగున్నర సంవత్సరాలలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా కొనసాగి అక్రమ లేవట్లకు మద్దతు పలికి అందిన కాడికి దోచుక తిని అవినీతి వైస్ చైర్మన్ గా ప్రజల గుండెల్లో నిలిచిపోయావని ఏదేవ చేశారు నాలుగున్నర సంవత్సరాల్లో మీరు చేయాల్సిన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పై రుద్దడం పనికిమాలిన విమర్శ అని అన్నారు వైస్ చైర్మన్ గా కొనసాగిన సొంత కౌన్సిలర్ మిమ్మల్ని తిరస్కరించాలని గుర్తు చేశారు వైస్ చైర్మన్ గా కొనసాగిన మీరు ప్రజలకు చేసింది ఏమీ లేదని. అవినీతిపరుడుగా వనపర్తి జిల్లా కేంద్రంలో మొదటి స్థానంలో ఉన్నారని అన్నారు. అలాంటి మీరు అభివృద్ధి గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు మీరు చేసిన అవినీతి అభివృద్ధి ప్రజలకు తెలుసని అందిన కాడికి దోచుకొని మున్సిపల్ పాలను అస్తవ్యస్తగా మార్చిపడేశారని అన్నారు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అవినీతిపరుడుగా ఉండి కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడడం గురువింద నలుపు చూసుకోవాలని వీధిలైట్లు ఏర్పాటు చేయలేక ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం సిగ్గుచేటు అన్నారు 45 లక్షల ఖర్చు పెట్టి గెలిచిన నువ్వు అధికార పార్టీ నుంచి వైస్ చైర్మన్ గా కొనసాగి ఒక్క వీధిలైట్లు కూడా ఏర్పాటు చేయకపోవడం గమనార్హం మాజీ మంత్రి వెంట ఉంటూ ఫోటోలకు ఫోజులు కొడుతూ అభివృద్ధి మరిచి అవినీతి ఎంబడ వెళ్ళావని అన్నారు ఎలక్షన్ దగ్గర పడుతుండడంతో వీధిలైట్లు గుర్తుకొచ్చాయా అని అన్నారు వార్డు సమస్యలు మున్సిపల్ సాధారణ సమావేశంలో మాట్లాడకుండా ఇప్పుడు అభివృద్ధి గురించి మాట్లాడడం సరైనది కాదు అవినీతి వెంచర్లు భాగస్వామ్యం అయ్యుండి ఇప్పుడు వారి చేత వీధిలైట్లు ఏర్పాటు చేయలేక ఇతరులను ఇబ్బంది పెట్టడం సరైనది కాదు వనపర్తి జిల్లాలో అవినీతి వైస్ చైర్మన్ గా ప్రజలు గుర్తించాలని అది గమనించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# జిల్లాకు చేరిన సిఎం కప్ క్రీడాజ్యోతి



**అక్షరవిజేత, కరీంనగర్ :** గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నవంబర్ లో సీఎం కప్ పోటీలను నిర్వహిస్తుందని కలెక్టర్ పమైన పమేలా సత్పతి తెలిపారు సీఎం కప్ క్రీడోత్సవాలకు సంబంధించిన క్రీడాజ్యోతి ర్యాలీ బుధవారం కరీంనగర్ కు చేరుకుంది క్రీడాజ్యోతి ర్యాలీకి కమాన్ వద్ద కలెక్టర్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సిపి అభిషేక్ మహంతి అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ నగర పాలక సంస్థ కమిషనర్ చాహత్ భాజ్ పేయి యువజన క్రీడల అధికారి శ్రీనివాస్ ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశం త్వరలో జరగబోయే సీఎం కప్ గురించి ప్రజల్లో అవగాహన కల్పించి పట్టణ గ్రామీణ ప్రాంతాల నుంచి ఎక్కువగా క్రీడాకారులు పాల్గొనే విధంగా అవగాహన కలిగించడమే ముఖ్య లక్షమని అన్నారు అలుగునూర్ చౌరస్తా నుండి కమాన్ మీదుగా అంబేద్కర్ స్టేడియం వరకు సుమారు 800 క్రీడాభిమానులతో క్రీడాజ్యోతి ర్యాలీ సాగింది ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పవన్ కుమార్ ఆర్డీవో మహేశ్వర్ జిల్లా ఉన్నతాధికారులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తులు లేక చిన్నబోయిన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయం



**అక్షర విజేత : నిర్మల్ జిల్లా : బాసర** నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయ క్షేత్రంపై ప్రభుత్వ పాలకులు,అధికారులు చిన్న చూపు చూస్తున్నారని ముధోల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు.డాక్టర్ పడకంటి రమాదేవి అన్నారు. మూల నక్షత్రం సందర్భంగా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ అర్చకులు అమ్మవారి హారతినిచ్చి ఆశీర్వాదించారు. అనంతరం మాజీ సింగిల్ విండో చైర్మన్.నూకం. రామారావు, బెజంకి.లక్ష్మారెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి.గంగా భూషణ్ పార్టీ నేతలతో సమావేశమయ్యారు.శ్రీ శారదీయ శరన్నవరాత్రి ఉత్సవాలకు గతంలో భక్తుల సంఖ్య గణనీయంగా ఉండేదని ఎక్కడ చూసినా క్యూలైన్లు భక్తులతో నిండిపోయి ఉండేవని ఈ సంవత్సరం మాత్రం కనీసం అధికారులు భక్తులకు సరైన ఏర్పాట్లు చేయలేక గతం కంటే ఈ సంవత్సరం భక్తుల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు.భక్తులకు క్యూ లైన్ లో సరైన వసతులు,చిన్నారులకు పాలు బిస్కెట్లు వృద్ధులకు క్యూలైన్లో కనీసం కూర్చునేందుకు వారికి అన్ని రకాల సదుపాయాలు,సౌకర్యాలు కల్పిస్తే రెట్టింపు ఉత్సాహంతో భక్తులు వచ్చే వారిని ఆమె ఆరోపించారు. భక్తుల సౌకర్యార్థం నిధులను వెంటనే విడుదల చేసి ఆలయ అభివృద్ధి,అతిథి గృహాలు నిర్మించాలని ఆమె అన్నారు.రాష్ట్రంలోని యాదాద్రి, వేములవాడ అభివృద్ధి ఎలాగైతే చెందిందో అలాగే బాసర ఆలయ అభివృద్ధి కూడా చేపట్టలన్నారు.గత పది సంవత్సరాల క్రితం చేసిన అభివృద్ధి ఇప్పుడు అదే అభివృద్ధి ఉందని ఆమె అన్నారు.అదేవిధంగా ఆలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు రిటైర్మెంట్ అవుతున్నారు తప్ప ఖాళీ ఉన్న నూతన పోస్టుల నియామకాలు చేపట్టలేదని వెంటనే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి ఆలయ అభివృద్ధికి పాటుపడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# విద్యార్థినులకు దుస్తుల పంపిణీ



**అక్షర విజేత కొండపాక** కొండపాక మండలం మర్పడగ గ్రామంలోని శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో శరన్నవరా గోత్రి ఉత్సవాల్లో భాగంగా మూల నక్షత్రం సరస్వతీ పూజను పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు ఏకరూప దుస్తులను,నోట్ పుస్తకాలు పెన్నులను శ్రీ విజయదుర్గా మాత చారిటబుల్ ట్రస్ట్ పక్షాన హరినాథశర్మ అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భైరయ్య మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల సంక్షేమం కోసం సహకరిస్తున్న విజయదుర్గా మాత చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు కృత్ఞతలు తెలియ జేశారు.కార్యక్లమంలో ట్రస్ట్ సభ్యులు మర్యాల రవీందర్ చీకోటి రాజేంద్రప్రసాద్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధించిన మమత



**అక్షరవిజేత,మోమిన్ పేట్ :** మోమిన్ పేట్ మండలం ఏంచేపల్లి గ్రామానికి చెందిన పడేలా రత్నయ్య కూతురు అనుకున్నా లక్ష్యాన్ని సాధించడం కోసం కష్టపడి స్కూల్ అసిస్టెంట్ బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలు గా కొలువులు సాధించడంతో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు అదేవిధంగా గ్రామ ప్రజలు రత్నయ్య కూతురు పడేలా మమతకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

## తహసిల్దార్ పీవీ రామకృష్ణ



**అక్షర విజేత తిరుమలాయపాలెం** మహిళలు ప్రవేట్ వ్యక్తుల వద్ద మైక్రో ఫైనాన్స్ అధిక వడ్డీలకు డబ్బులను అప్పుగా తీసుకొని అవి తీర్చలేక ఎన్నో విధాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు చిరు వ్యాపారంలోను ప్రోత్సహిస్తుందని తాసిల్దార్ పీవీ రామకృష్ణ తెలిపారు. మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో శ్రీ శక్తి ద్వారా మంజూరైన కోడి పిల్లలను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం ఎన్నో రకాలుగా కృషి చేస్తుందని చిరు వ్యాపారాలు ద్వారా మొదట కొన్ని సంఘాలకు కోడి పిల్లలను అందించిందని వాటిని వృద్ధి చేసుకొని అభివృద్ధి చెందాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిలార్ సాహెబ్ ఏపిఎం అలివేలు మంగ బెల్లం అనిత దేవసుందర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడలో డివిజన్ ఫెర్టిలైజర్ అసోసియేషన్ సమావేశం

## -ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల



**అక్షర విజేత మరిపెడ:-** మరిపెడ లో డివిజన్ స్థాయి ఫర్టిలైజర్స్ డీలర్ల సమావేశం బుధవారం భార్గవ్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల హాజరయ్యారు ఈ సమావేశంలో మాట్లాడుతూ రైతులకు నమ్మకమైన మందులను విత్తనాలను విక్రయించాలని రైతుల నమ్మకమే ఫర్టిలైజర్ షాపులకు బలమైన నమ్మకాన్ని కోల్పోకుండా అందరూ ఏకమై ఎవరు కూడా ప్రభుత్వ ఆదేశాలను అతిక్రమించకుండా చూడాలన్నారు. మరిపెడ ఏడిఏ విజయచంద్ర ఆధ్వర్యంలో ఫర్టిలైజర్ డివిజన్ స్థాయి అసోసియేషన్ ఏర్పాటు చేసిన ఎన్నికల్లో అందరూ డీలర్లు ఏకమై ఏకగ్రీవంగా అధ్యక్షులుగా కాలం శ్రీనివాస్ రెడ్డి నీ ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా రవి, ఉపాధ్యక్షులుగా రవీందర్ సహాయ కార్యదర్శిగా రవీందర్ రెడ్డి సభ్యులుగా జడల సురేందర్ హరీష్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి ఫెర్టిలైజర్ డీలర్లు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో బ్యూటీ పార్లర్ను ప్రారంభించిన ఎస్సై కే.రాణి



**అక్షర విజేత వీపనగండ్ల:** వీపనగండ్ల మండల కేంద్రంలో బుధవారం నాడు ఆవుల లావణ్య నూతనంగా ఏర్పాటు చేసినటువంటి బ్యూటీ పార్లర్ ప్రారంభించడానికి స్థానిక ఎస్సైని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్సై కే.రాణి హాజరై బ్యూటీ పార్లర్ ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వంగల వెంకటరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు నక్క విష్ణు,కటిక రఘు,జానకిరామ్, బాలపీర్ రాఘవేంద్ర,మహిళలు శిరీష, మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగలో ‘అట్ల బతుకమ్మ’ ఘనంగా నిర్వహించారు



**అక్షరవిజేత,గాంధారి:** గాంధారి బతుకమ్మ పండుగలో జరుపుకునే వేడుకను ‘అట్ల బతుకమ్మ’ అంటారు. ఈరోజు తంగేడు , గునుగు , చామంతి , మందార , గుమ్మడి పూలను అయిదంతరాలుగా పేర్చి బతుకమ్మను తయారుచేసి ఆరాధిస్తారు. ఈ రోజు వాయనంగా పిండితో చేసిన అట్లను పెడతారు. ఆడపడచులంతా సాయంత్రం బతుకమ్మ ఆడి , పాడి నీటిలో వదిలి ఆ తర్వాత చేసిన ప్రసాదాన్ని అందరూ కలిసి తీసుకుంనారు.

రేపు జరిగే సద్దుల బతుకమ్మను కూడా ఘనంగా నిర్వహిస్తామని గ్రామస్తులు ఆడపడుచులు మహిళలు తెలిపారు

# సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక.... బతుకమ్మ పండుగ

**-కలెక్టరేట్ లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు.**

**-జిల్లా ప్రజలకు,సిబ్బందికి ముందుగా బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు.**

**-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** సంస్కృతి, సంప్రదాయాలకి ప్రతీకగా తెలంగాణ లో బతుకమ్మ పండుగ నిలుస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణలో ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో ముఖ్య అతిధిగా సతీమణి తో కలిసి జిల్లా కలెక్టర్ గౌరవమ్మ కి పూజలు నిర్వహించి, బతుకమ్మ సంబరాలు ప్రారంభించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు,సిబ్బందికి ముందుగా బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లా ప్రజలు, సిబ్బంది ఎప్పుడు ఆడుతూ, పాడుతూ సంతోషంగా ఉండాలన్నారు.బతుకమ్మ పండుగ మహిళలకి ప్రత్యేకమని ప్రకృతి లో లభించే పూలను సేకరించి అందంగా బతుకమ్మ పేర్చి పూజిస్తారని, చిన్న పెద్దలందరు తొమ్మిది రోజులు పాటు పాటలు పాడుకుంటూ బతుకమ్మ ఆడుకుంటారన్నారు.

అదనపు కలెక్టర్ బి ఎస్ లత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము లో ప్రత్యేకమైన బతుకమ్మ పండుగ నేడు దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిందని సిబ్బందితో బతుకమ్మ ఆడటం చాలా సంతోషంగా ఉందని అదనపు కలెక్టర్ అన్నారు.తెలంగాణ సాంస్కృతి సారధి కళాకారులు పాడే పాటలకి మహిళా సిబ్బంది బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటేలాగా ఆడినారు.

ఈ కార్యక్రమం లో పవర్ గ్రిడ్ సి యం డి అరుణ్ కుమార్,డి ఆర్ డి ఓ పిడి వి వి అప్పారావు,డి డబ్ల్యూ ఓ నరసింహారావు,డి టి డి ఓ శంకర్,డి ఎస్ సి వెల్ఫేర్ అధికారి లత, బిసి వెల్ఫేర్ అధికారి అనసూర్య,డి సి ఓ పద్మ,పరిపాలనధికారి సుదర్శన్ రెడ్డి, సూపరిటీడెంట్ పద్మారావు,టి యన్ జి ఓ కార్యదర్శి శ్యామ్, ఉద్యోగులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శించిన హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రయ్య



**అక్షర విజేత రామకృష్ణాపూర్** మందమర్రి మండలం రామకృష్ణాపూర్ పట్టణంలోని జవహర్ నగర్ లో నివాసం ఉంటున్న తన మేనమామ ఆసాది యేసురత్నం నివాసానికి బుదవారం రోజున హైకోర్టు రిటైర్డ్ జడ్జి, తెలంగాణ రాష్ట్ర మాజీ హ్యూమన్ రైట్స్ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ చంద్రయ్య చేరుకున్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న తన మేనమామను కలసి ఆరోగ్య స్థితిగతుల విషయాలు తెలుసుకొని తొందరగా అనారోగ్యంనుండి కోలుకోవాలని వారిని వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ య్నెక్క కార్యక్రమంలో మంచిర్యాల కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు ఆకుల రవీందర్, కొట్ట మల్లయ్య, రామకృష్ణాపూర్ పట్టణ ఎస్ ఐ జి.రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# మండల మహాసభను జయప్రదం చేయండి.!




**అక్షర విజేత తిరుమలాయపాలెం** ఈనెల 20న జరిగే మండల మహాసభను జయప్రదం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ అన్నారు. పిండిప్రోలు గ్రామంలో జరుగు సిపిఎం తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని గజ్జల వెంకటయ్య భవనంలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో తుళ్లూరు నాగేశ్వరావు అధ్యక్షతనలో ముఖ్యఅతిథిగా బండి రమేష్ పాల్గొని మాట్లాడుతూ మండలంలోని పిండిప్రోలు గ్రామంలో ఈనెల 20న మండల మహాసభను నిర్వహించ బడుతుందని, దీనికి మండల వ్యాప్తంగా ప్రతి కార్యకర్త హాజరుకావాలని తెలిపారు. అదే రోజు సిపిఎం మండల నూతన కమిటీని ఎన్నుకోబడుతుందని ఆయన తెలిపారు. ఇప్పటికే అన్ని గ్రామాల్లో గ్రామ శాఖలను ఎన్నుకున్నామని, గ్రామ శాఖ పార్టీకి పట్టుకొమ్మలని ఆయన తెలిపారు. దీనికి రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొంటారని మండల మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వేగినాటి వెంకట్రావు, బింగి రమేష్, అంగిరేకుల నరసయ్య, పద్మనాభల సుధాకర్,వశపొంగు వీరన్న, దాసరి మహేందర్, దిండు మంగపతి,కొలిచలం స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# జై విజయ దుర్గ భవాని మండపంలో అక్షరాభ్యాసం



**అక్షర విజేత రామకృష్ణాపూర్** రామకృష్ణాపూర్ పట్టణంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలో భాగంగా 13వ వార్డు రామాలయం జై విజయ దుర్గ భవాని మండపంలో బుధవారం ఏడవ రోజు జ్ఞాన సరస్వతి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు మహాదేవ శర్మ మంత్ర ఉచ్చరణతో మండపంలో మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దుర్గాదేవి అమ్మవారికి దొంతమల్ల లావణ్య శ్యామ్ దంపతులు ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో చేశారు. అలాగే పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఆ దంపతులు పుస్తకాలు,పెన్నులు,పెన్సిళ్లు చిన్నారులకు పంపిణీ చేశారు. అనంతరం అమ్మవారి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు లేళ్ల అశోక్, దొంతమల్ల రమేష్, శ్యామ్ కుమార్,వనపర్తి ప్రవీణ్, పొన్న సాయికుమార్, కోలా లక్ష్మి, వేల్పుల పోచమ్మ, దొంతమల్ల ఉషారాణి, వనపర్తి ప్రశాంతి,ఈరవేణి స్వరూప, పిల్లి లావణ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారోత్సవం

**-ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షులు కూకుట్ల లాలయ్య**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** పట్టణంలోని జీవీ వి గార్డెన్లో బుధవారం నాడు సూర్యాపేట పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది గతంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ పట్టణ ఎలక్షన్లు ఓటింగ్ ద్వారా నిర్వహించి కమిటీ వారికి బుధవారం నాడు ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవం చేసి నియామక పత్రాలు అందించారు సూర్యాపేట పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా కొక్కుల శేఖర్ ప్రధాన కార్యదర్శిగా కూకుంట్ల శంకర్ కోశాధికారిగా రాపర్తి మహేష్ గౌడ్ లను ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు పట్టణం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి సన్మానించుకోవడం జరిగింది ఈ సందర్భంగా పట్టణ కమిటీ వారు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్క సభ్యులకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వారి సమస్యల పరిష్కారం కోసం కమిటీ కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ వ్యవస్థాపన అధ్యక్షులు సందాల కాశీరత్నం తాటి రవీందర్,గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు చంద్రశేఖర్ , నల్గొండ జిల్లా అధ్యక్షులు శ్రీమన్నారాయణ నల్గొండ లక్ష్మణ్ ,రాష్ట్ర నాయకులు మల్లికార్జున్ , సిద్ది శ్రీకాంత్, గన్నోజ హరినాధచారి, గుణగంటి సురేష్ గౌడ్, సాయి రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు కొచ్చర్ల రవి, మాజీ కార్యదర్శి నజీర్, , గుమ్మడవెల్లి శ్రీనివాస్ గీత చంద్రశేఖర్ ఫ్రీ లైన్స్ అసోసియేషన్ శ్రీధర్ ప్రభాకర్ రెడ్డి ,పాషా, జానయ్య, కస్తూరి శీను, లక్ష్మీనారాయణ, ఆర్ఆర్ ల్యాబ్ శేఖర్, రెడ్ ఇన్ ల్యాబ్ శ్రీను, మిక్సింగ్ పాషా, రాము , రవి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ధరణి పాత యాప్ ను పునరుద్ధరించాలి

**-హైడ్రాతో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైంది.**

**-జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ,తెలంగాణ సామాజిక ఉద్యమకారులు, సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్.**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** తెలంగాణ ప్రభుత్వం ధరణి పాత యాప్ ను పునరుద్ధరించాలని జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ సామాజిక ఉద్యమకారులు, సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వ ని కోరారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఆన్లైన్లో ధరణి పాత యాప్ తీసివేయడం వల్ల పాత మోటేషన్ ఆన్లైన్లో రావడం లేదన్నారు. ధరణి పాత డిజిటల్ యాప్ ను ప్రభుత్వం పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎల్ ఆర్ ఎస్ కోసం తెలంగాణ ప్రభుత్వానికి రియల్ ఎస్టేట్ వ్యాపారులు పదివేల చొప్పున చెల్లించారని గుర్తు చేశారు. ఎల్ఆర్ఎస్ స్ కు సంబంధించిన ఆ యాప్ ను ప్రభుత్వం ఆన్లైన్ నుండి తీసివేయడంతో ప్రజలు వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. గతంలో అధికారులు ఎల్ఆర్ఎస్ లో సర్వే నెంబర్లు, విలేజ్ పేర్లు తప్పుగా నమోదు చేశారని వాటిని కూడా ఎల్ఆర్ఎస్ ద్వారా ఆన్లైన్ అప్లోడ్ చేసుకునేలా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు .రాష్ట్రంలో హైడ్రా మూలంగా రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా కుదేలైందని అన్నారు .రియల్ ఎస్టేట్ రంగంపై ఆధారపడి జీవనం కొనసాగించే ఎంతోమంది రోడ్డున పడే ప్రమాదం ఉందన్నారు .ఇప్పటికే రియల్ ఎస్టేట్ రంగం హైడ్రాతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని వాపోయారు. స్వయంగా అధికారులే రాష్ట్రంలో స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ కు సెప్టెంబర్ నెలలో ఆదాయం తగ్గిందని పేర్కొన్నారు. హైడ్రాతో రిజిస్ట్రేషన్లు శాతం తగ్గిపోయి స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖకు తీవ్ర నష్టం వాటిల్లిందని గుర్తు చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత కిషన్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి జిల్లా కోశాధికారి పాల సైదులు పట్టణ కార్యదర్శి అయితే గాని మల్లయ్య గౌడ్ ఆకుల మారయ్య గౌడ్ పట్టణ ఉపాధ్యక్షుడు ఖమ్మంపాటి అంజయ్య గౌడ్ గిరీశం పట్టేటీ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికత సద్వినియోగంతో ఉజ్వల భవిష్యత్.

- షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ నరేందర్.
- షాద్ నగర్ లో జింగి ఫుడ్ డెలివరీ యాప్ సర్వీసులు ప్రారంభం.



**అక్షరవిజేత, రంగారెడ్డి బ్యూరో:** ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటే ఎంచుకున్న రంగంలో ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని,యువత తమ స్వశక్తితో ముందుకు సాగి కొత్త ఆలోచనలతో నిలవాలని షాద్నగర్ మున్సిపల్ చైర్మన్ నరేందర్ అన్నారు. ఆన్లైన్లో ఫుడ్ డెలివరీ సర్వీసులు అందజేస్తున్న జింగీ ఫుడ్ డెలివరీ యాప్ ను షాద్ నగర్ లో బుధవారం యాప్ నిర్వాహకులు సురేష్ సీఈఓ మురళీకృష్ణ తో కలిసి ప్రారంభ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ నరేందర్ కౌన్సిలర్లు ఈశ్వర్ రాజు సుధీర్ లతో కలిసి హాజరై యాప్ ను ల్యాప్టాప్ ద్వారా లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నరేందర్ మాట్లాడుతూ... వ్యాపార రంగంలో రాణించాలంటే సమయపాలన,నాణ్యత సత్ఫలితాలను ఇస్తాయని,వాటికి అనుగుణంగా సాంకేతికత ను ఉపయోగించుకుంటే మరింతగా రాణిస్తారని ఆయన అన్నారు.నిర్వాహకులు ప్రారంభించిన జింగి ఫుడ్ ఆన్లైన్ డెలివరీ బిసినెస్ బాగా జరగాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం యాప్ నిర్వాహకులు సురేష్, సీఈఓ మురళి కృష్ణ లు మున్సిపల్ చైర్మన్ నరేందర్ ను,కౌన్సిలర్లు సుదీర్,ఈశ్వర్ రాజులను శాలువా లతో ఘనంగా సన్మానించి మెమంటోలను అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ జర్నలిస్టు లక్కాకుల రమేష్, ఖాజాసోహెల్,బైరమోని మహేష్,దీన్నరం శంకర్, ఎస్. బీ.బాలు, మల్లేష్, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు...

# పరామర్శించిన హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రయ్య



**అక్షర విజేత రామకృష్ణాపూర్** మందమర్రి మండలం రామకృష్ణాపూర్ పట్టణంలోని జవహర్ నగర్ లో నివాసం ఉంటున్న తన మేనమామ ఆసాది యేసురత్నం నివాసానికి బుధవారం రోజున హైకోర్టు రిటైర్డ్ జడ్జి, తెలంగాణ రాష్ట్ర మాజీ హ్యూమన్ రైట్స్ కమిషన్ చైర్మన్ జస్టిస్ చంద్రయ్య చేరుకున్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న తన మేనమామను కలసి ఆరోగ్య స్థితిగతుల విషయాలు తెలుసుకొని తొందరగా అనారోగ్యంనుండి కోలుకోవాలని వారిని వారి కుటుంబాన్ని పరామర్శించారు.

ఈ య్నొక్క కార్యక్రమంలో మంచిర్యాల కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు ఆకుల రవీందర్, కొట్ట మల్లయ్య, రామకృష్ణాపూర్ పట్టణ ఎస్ ఐ జి.రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం

-ప్రపంచ విప్లవ పోరు కెరటం చేగువేరా కు విప్లవ జోహార్లు.

-కొత్తపల్లి శివకుమార్ సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ జిల్లా కార్యదర్శి



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** ప్రపంచ విప్లవ పోరు కెరటం చేగువేరా పోరాట స్ఫూర్తితో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ పిలుపునిచ్చారు. ఈ రోజు చేగువేరా వర్ధంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని లెనిన్ నగర్లో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ, పిడీఎస్యు,పిఓడబ్ల్యు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి విప్లవ జోహార్లర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ భారతదేశంలో బీజేపీ రూపంలో ఫాసిజం విలయతాండవం చేస్తుందని,మైనార్టీలను, దళితులను,ప్రశ్నించే విప్లవకారులను ఈ దేశంలో లేకుండా చేస్తుందని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్రజలకు ఎలాంటి న్యాయం జరగట్లేదని,పాలక ప్రభుత్వాలు మొత్తం వాటి స్వార్థం కోసం పేదలని మోసం చేస్తూ అవినీతి దోపిడీని పెంచిపోషిస్తున్నాయని అన్నారు.ప్రపంచంలో సామ్రాజ్యవాదం అమెరికా రూపంలో అన్ని దేశాల మీద దాడులు చేయాలని, వాటిని తమ ఆధీనంలోకి తెచ్చుకోవాలని చూస్తుంది అన్నారు.అందులో భాగంగానే ఇజ్రాయిల్ను రెచ్చగొట్టి పాలస్తీనపై దాడులకు ఉసి కొలిపి ఇజ్రాయులకు ఆయుధాలను సరఫరా చేస్తూ పాలస్తీనా ప్రజల్ని అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. ఈరోజు ప్రపంచ దేశాలు మొత్తం ఈ సంఘటనని వ్యతిరేకిస్తుంటే అమెరికా దాని అనుబంధ దేశాలు మాత్రం మద్దతిస్తున్నాయని అన్నారు. ప్రపంచంలో అమెరికా సామ్రాజ్యవాదాన్ని,మన దేశంలో బీజేపీ మతోన్మాద ఫాసిజాన్ని చేగువేరా స్ఫూర్తితో పోరాడాలని, దేశం,రాష్ట్రంలో, జిల్లాలో ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న,పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య,పార్టీ పట్టణ కార్యదర్శి గులాం హుస్సేన్, మోహన్, శంకర్, విజయ్ రెడ్డి, గౌరమ్మ, ఎల్లమ్మ,పద్మ, ఉపేందర్, ప్రసాద్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

-ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్



**అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి** దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టు ఆగస్టు ఫస్ట్ న ఎస్సీ, ఎస్టీల వర్గీకరణపై ఇచ్చిన సంచలనాత్మక తీర్పును తెలంగాణ అసెంబ్లీ నిండు సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో వర్గీకరణ అమలు చేస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ముఖ్యమంత్రిని కోరారు.

బుధవారం కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద డిస్సీ ఫలితాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయక పోవడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలు చేస్తున్న నిరసనలో భాగంగా అంబేద్కర్ మాదిగ సంఘం అధ్యక్షుడు శనిగారపు రాజేష్ ఆద్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న పేట భాస్కర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను అన్ని ప్రభుత్వ రంగాలతో పాటు డిఎస్సీ లో సైతం వర్గీకరణ చేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నిలుపుకోవాలని బుధవారం ఇవ్వనున్న డిఎస్సీ నియామకపు పత్రాలలో ఎస్సీలకు సంబంధించిన 15 శాతం నియామకాలను అపివేయాలని వర్గీకరణ చేశాకే ఇవ్వాలని కోరారు. జనాభా ప్రాతిపదికన ఎస్సీ కులాల న్యాయ బద్దమైన పోరాటంలో విఘాతం కలిగించే ప్రయత్నాలు మానుకోవాలని వర్గీకరణపై వేసిన అనేక రివ్యూ పిటిషన్లను సుప్రీం కోర్టు కొట్టివేసిందని ఇది మాల, మాదిగల పంచాయతీ ఏ మాత్రం కాదని ఎస్సీల లోని 59 కులాల సమాంతర ఫలాల పంపిణీ పోరాటం అని పేట భాస్కర్ అన్నారు. అంతకు ముందు అంబేద్కర్ భవన్లో బహుజన పితామహుడు మాన్య కాన్షీరాం వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ మాదిగ కుల సంఘం అధ్యక్షులు శనిగారపు రాజేష్, మండల అధ్యక్షులు జాగర్ల రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ రాజయ్య, సీనియర్ నాయకులు మారంపెల్లి నర్సయ్య, బొల్లే గంగాధర్, తాళ్లపెల్లి రాజగంగారాం, చిట్యాల మధు, వొటారికారి సాయన్న, రాజేందర్, బైరి రవిదాస్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ఐక్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూచిపూడి భరతనాట్య ప్రదర్శన



**అక్షరవిజేత, శేరిలింగంపల్లి** కొండాపూర్ డివిజన్ న్యూ హఫీస్ పెట్ ప్రేమనగర్ బి బ్లాక్ కన్నారావు బస్తి పోచమ్మ గుడి ఆవరణంలో దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హిందూ ఐక్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూచిపూడి భరతనాట్య ప్రదర్శన వ్యవస్థాపకులు సనాతని చంద్రశేఖర్. రంగన్న. రామ్ రెడ్డి సహకారంతో నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా గోల్డ్ మాన్ హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ పాల్గొని చిన్నారుల నాట్యం ప్రదర్శనలు చూసి వారిని అభినందించడం జరిగింది.. పిల్లలకు చదువుతోపాటు స్పోర్ట్స్ కూచిపూడి భరతనాట్యాలు ఇలాంటివి తల్లిదండ్రులు నేర్పించాలని వారిలో ఉన్న కళాను గుర్తించే విధంగా తల్లిదండ్రులు నడుచుకోవాలని చిన్నపిల్లల తో పాటు ప్రతి ఒక్కరు మంచి డాన్స్ కార్యక్రమాలు చేశారని కొండ విజయ్ కొనియాడారు మరియు మెమొంటోలు ఇచ్చి అభినందించడం జరిగింది , ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు,

# శ్రీ శ్రీ దుర్గాదేవి నవరాత్రుల్లో మహా అన్నదానం



**అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి** కోరుట్ల పట్టణంలోని 20వ వార్డు, బీసీ కాలనీ లో సంక్షేమ యువజన సంఘం అధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఉత్సవాలలో భాగంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని మహా అన్నప్రసాద దాతగా దువ్వ సత్యనారాయణ- గంగలక్ష్మి లు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమలో సంఘ గౌరవఅధ్యక్షులు బింగి సంతోష్, అధ్యక్షులు కటుకం రవి, ఉపాధ్యక్షులు బింగి మహేష్,రుద్ర స్వామి, గొడ్డుబర్ల రాజేంద్రప్రసాద్,చిలుక ఆనంద%శీ%, యువత అధ్యక్షులు వాసలసంతోష్,ఉపాధ్యక్షులు రాపెల్లి అన్వేష్, ప్రధాన కార్యదర్శి గడ్డం సాయికృష్ణ, సహాయ కార్యదర్శిలు బింగి ప్రవీణ్, కటుకంసాయితేజ,కోశాధికారి గన్నేరువరం ప్రవీణ్ గంగాధరి రాజేష్, రుద్ర నరేష్, సాడీగె మహేష్,మిట్టపల్లి శేఖర్, బాసమాధవ్, శ్రవణ్, ఉదయ్,సాయి సుందర్,నాగార్జున సాయిమనీశ్, వికాస్, శ్రీకాంత్, ఆకాష్, వివేక్, రాజకీయ నాయకులు, హాజరయ్యారు.పట్టణ వాసులు కాలనీ భక్తులు వేల సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొంది అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు టి ఎస్ అసోసియేట్ అధ్యక్షులుగా జేత్రామ్ నాయక్ ఎన్నిక



**అక్షర విజేత నర్సంపేట/ ఖానాపురం**

అక్టోబర్,2024,7,8, తేదీలలో జరిగిన పి ఆర్ టి యు. టీఎస్ 35, వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో జరిగిన రాష్ట్ర శాఖ ఎన్నికల్లో ఖానాపూర్ మండలంలోని ఎంపీపీస్ నాజీ తండాలో పనిచేస్తున్న జాటోతు జేత్ రామ్ నాయక్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం ని వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం నుండి. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు, పింగిలి శ్రీపాల్ రెడ్డి ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర శాఖలో సముచిత స్థానం కల్పించినందుకు అదేవిధంగా పిఆర్టియు టిఎస్ సంఘ అభివృద్ధికి ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల సాధనకు కృషి చేస్తానని తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి కి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి కి. ఈ ఎన్నికల్లో సహకరించిన వరంగల్ జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గఫార్ కి ఖానాపురం మండల అధ్యక్షులు పిండం భాస్కర్ కి, ప్రధాన కార్యదర్శి బిక్షపతి కి కార్యవర్గ సభ్యులకు, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన ఐదు డిఏలను పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరినారు

# శివంపేటలో ఘనంగా పీఎంజి మరియు పిఎన్జి యువసేన ఆధ్వర్యంలో ముగిసినసద్దుల బతుకమ్మ ఉత్సవాలు!!





**అక్షర విజేత, శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని పబ్బ మహేష్ గుప్త యువసేన మరియు పులిమామిడి నవీన్ గుప్తా యువసేన ఆధ్వర్యంలో ఘనంగా సదుల బతుకమ్మ ఉత్సవాలు జరిగాయి . ప్రధాన వీధుల వద్ద బతుకమ్మల నుంచి మహిళా మణులు. ఒక్కేసి పువ్వేసి చందమామ... ఒక్క జామున నుండు చందమామ... ఏమేమి పువ్వప్పుడే గౌరమ్మ ....ఏమేమి కాయపుడే గౌరమ్మ అంటూ ఆటపాటలతో బతుకమ్మలు అక్కా చెల్లెమ్మలు ఆడారు అనంతరం శివంపేటలోని పెద్ద చెరువులో బతుకమ్మలను మహిళా మణులు నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట గ్రామ మహిళా మణులు మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు మరియు పులిమామిడి నవీన్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు బతుకమ్మ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలు బిరావణ వధ వేడుకల పర్మిషన్ అడ్డుకోవడం అవివేకం

**-రాజకీయాలకతీతంగా ప్రతీ ఏడు కార్యక్రమాల నిర్వహణ**

**-డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు. ఉత్సవ్ కల్చరల్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు తొర్రూరు, మరియుకమిటీ సభ్యులు**



**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధిః**
తొర్రూరు పట్టణ కేంద్రంలో 2002 సంవత్సరం నుంచి కొంతమంది మిత్రుల సలహా మేరకు దసరా ఉత్సవాలుబి రావణ వధ వేడుకలను అత్యంత వైభవోపేతంగా ఉత్సవ్ కల్చరల్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. నాటి నుంచి నేటి వరకు నిర్విరామంగా కొనసాగుతున్న వేడుకల ప్రొగ్రామ్? నిర్వహించడం కోసం, ఈ సంవత్సరం దేవాదాయ శాఖ ఉన్నతాధికారులకు పర్మిషన్ కోసం అప్లై చేయగా కొంతమంది దుష్టశక్తులు అనుమతి రాకుండా అడ్డుకోవడం జరిగింది. తొర్రూరు పట్టణ కేంద్రంలో ఏ రోజు, ఏ పార్టీలకు అభ్యంతరం లేకుండా అన్ని వర్గాల భాగస్వామ్యంతో అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలుబి రావణ వధ వేడుకలను నిర్వహించాము. వేలాదిమంది పాల్గొనే ఉత్సవాలపై కక్షసాదింపు ఎందుకు, ఆనవాయితీగా నిర్వహిస్తున్న వేడుకలను అడ్డుకొని సాధించేది ఏమిటి, ప్రజల సంతోషంపై ద్వేషం ఎంతోకాలం నిలవదు, తొర్రూరు ప్రాంతంలో ఆధ్యాత్మికత, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడే విధంగా మా సంస్థ కొనసాగుతోంది. ప్రతి ఏడు అన్నారం షరీఫ్ రోడ్డు లోని వేణుగోపాల స్వామి



ఆలయ భూమిలో ( శక్తి స్థల్? ) వద్ద దసరా వేడుకలు రావణాసుర వధ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము,ఈ ఏడు కార్యక్రమాల నిర్వహణ కోసం అనుమతి రాకుండా తీవ్రస్థాయిలో ఆఫీసర్లను ఒత్తిడికి గురి చేసి కొంతమంది దుష్టశక్తులు పర్మిషన్ ను ?అడ్డుకోవడం జరిగింది. రాబోయే కాలంలో వేడుకల నిర్వహణ కోసం ముందుకు సాగుతామని తెలియపరుస్తున్నాం. విజ్ఞులైన తొర్రూరు ప్రాంత ప్రజలు జరుగుతున్న పరిణామాలను గమనించగలరని విజ్ఞప్తి.

# అన్ని ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యం.!



**-టిజిఎస్.ఆర్టీసీ ద్వారా ప్రతి మండలానికి లాజిస్టిక్స్ సేవలు.**

**-డిపో ఏటిఎం.ఎంబిఎన్ఆర్.ఇసాక్ బిన్ మహమ్మద్ వెల్లడి.**

**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** మారుమూల గ్రామాల్లో ఉన్న అన్ని ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యం ఏర్పాటు కోసం ఆర్టీసీలో ప్రతి మండలానికి టీ జి ఎస్ ఆర్ టి సి లాజిస్టిక్స్ కార్గో పార్సెల్ కొరియర్ సేవలను విస్తృత పరుస్తున్నట్లు షాద్ నగర్ ఆర్టీసీ డిపో ఏటీఎం, ఎంబి.ఎన్ఆర్. ఇసాక్ బిన్ మహమ్మద్ మీడియాకు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,,,షాద్ నగర్ పట్టణ మరియు పరిసర ప్రాంత ఉద్యోగ,వ్యాపార,రైతులకు సౌకర్యం కోసం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.టి జి ఎస్ ఆర్టీసీ లాజిస్టిక్స్ ద్వారా మీకు ప్రతి మండలం వరకు అత్యవసర సరకు రవాణ కొరకై మేము మీ అవసరాలకు అనుగుణంగా బుకింగ్ కౌంటర్లు అందుబాటులో ఏర్పాటు చేశామన్నారు.ఇంకా ఏమైనా మండలాలు మిగిలినవి వుంటే ఆసక్తి వున్న వారు క్రింద తెలియ జేసిన నంబర్స్ కి ఫోన్ చేయగలరని అన్నారు.ప్రస్తుతం నడుస్తున్న కౌంటర్లు మరియు వాటి ఫోన్ నంబర్స్ ఈ క్రింది విదంగా ఉన్నాయి.. 1.షాద్ నగర్-9966699620,,2.కొత్తూరు -99852 34599,3.బాలానగర్-99088 37321ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కావున ఇట్టి విషయాన్ని గమనించి మీ యొక్క వస్తువు,ఆత్యవసరాన్ని మా టి జి ఎస్ ఆర్టీసీ లాజిస్టిక్స్ ఆదరించి తద్వారా బుకింగ్ చేయించుకొని తెలంగాణ,ఆంధ్ర, మహారాష్ట్ర మరియు కర్ణాటక రాష్ట్రాలలో మా యొక్క సేవలను పొందగలరని మహబూబ్ నగర్,మెదక్ జిల్లాల ఇంచార్జి లాజిస్టిక్స్ ఏ టి ఎం , ఎంబిఎన్ఆర్ ఇసాక్ బిన్ మహమ్మద్ తెలిపారు...

## మా ఇంట్లో డబ్బు కట్టలే డబ్బులు..

# భార్య అవినీతి బయటపెట్టిన భర్త

**-లంచం తీసుకున్న డబ్బు వీడియోలు తీసి భార్యను పట్టించిన భర్త**







**అక్షర విజేత రాజేంద్రనగర్** లంచాలు పుచ్చుకుని భారీ స్థాయిలో ఆస్తులు చేర్చుకునే అధికారులను అరెస్టు చేసే దాఖలాలు కూడా ఎన్నో బయటపడ్డాయి... తాజాగా మణికొండ మున్సిపల్ లో డిఈఈ గా తన భార్య దివ్య జ్యోతి అక్రమాలను భర్త వెలుగులోకి తీసుకొచ్చాడు. అవినీతి పాల్పుడుతున్న భార్య కోట్లు దోచుకుంటుందని తెలియజేస్తూ ఇంట్లో డబ్బులు దాచిన చోట వీడియో చేశాడాయన.తమ ఇంట్లో ఎక్కడ చూసినా డబ్బుల కట్టలే ఉన్నాయంటూ చెప్పుకొచ్చారు. తన ఇంట్లోనే కాకుండా ఆమె సోదరులకు కూడా లక్షలు ఇస్తోందని ఖాతాల్లో జమ చేస్తోందని వీడియోలో ఆరోపించారు.

మణికొండ మున్సిపల్ డీఈఈ గా పని చేస్తున్న దివ్య జ్యోతి అక్రమాలకు పాల్పడుతోందని ఆరోపించారు భర్త. కాంట్రాక్టర్లతో కుమ్మక్కై కోట్లు కూడబెడుతోందని చెప్పుకొచ్చారు. దివ్యజ్యోతి అవినీతిపై ఆయన ఏకంగా హెూం టూర్ లాంటి వీడియో చేశారు. ఇంట్లోని ప్రతి మూలను చూపిస్తూ ఎక్కడెక్కడ డబ్బు కట్టలు ఉన్నాయో చెప్పుకొచ్చారు. దివ్యజ్యోతి ప్రతి రోజూ ఇంటికి భారీగా లంచం డబ్బు తెస్తుందని ఆధారాలతో వెలుగులోకి తీసుకొచ్చాడు భర్త. కమీషన్ల రూపంలో భారీగా అక్రమాలకు పాల్పడుతోందని ఆరోపించారు. ముందుగా ఓ కవర్లో ఉన్న డబ్బులతో మొదలు పెట్టారు. అందులో ఉన్న డబ్బులు వీడియోలో చూపించారు.తర్వాత దేవుడి గదికి వెళ్లారు. దేవుడి పూజ చేసుకునే పీఠ వెనకాల దాచిన డబ్బు కట్టలు బయటకు తీసి చూపించారు. ఇలా ఏ మూలన చూసిన డబ్బులు దొరుకుతాయన్నారు. ఆమె భారీగా ఇంటికి డబ్బులు తీసుకురావడమే కాకుండా తన అన్నదమ్ములకు కూడా డబ్బులను ఇస్తోందని చెప్పుకొచ్చారు. అందులో ఒక వ్యక్తి పేరు శరత్ అని వివరించారు.

# తాండూరు పట్టణంలోని ఆర్టీసీ డిపో కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు



**అక్షర విజేత, తాండూరు** ప్రకృతికే అందం మన బతుకమ్మ సంబురమని తాడుర్ పట్టణం లోని బుధవారం తెలంగాణ ఆర్టిసి డిపో కార్యాలయ ఆవరణలో తెలంగాణ ఆర్టీసీ డిపో మేనేజర్ కే సురేష్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పూజా కార్యక్రమం నిర్వహించి బతుకమ్మ పండుగ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో

తెలంగాణ ఆర్టీసీ శాఖల మహిళా ఉద్యోగులు స్వయంగా బతుకమ్మలను పేర్చి ఆయా శాఖల నుండి ఉద్యోగుల అందరితో కలిసి బతుకమ్మలను తీసుకొచ్చి బతుకమ్మ ప్రాంగణంలో బతుకమ్మలను వలయాకారంగా అమర్చి వాటి చుట్టు బతుకమ్మ పాటలు పాడుతూ చప్పట్లు కొడుతూ లయబద్ధంగా కాలు కలిపి ఆడుతూ సందడి చేసి తాండూరు పట్టణంలోని ఆర్టిసి డిపోలో కార్యాలయంలో ప్రత్యేక శోభను తీసుకువచ్చారు. బతుకమ్మల వద్దకు వెళ్లి ఆర్టిసి డిపో మేనేజర్ మహిళలతో బతుకమ్మ ఆట ఆడి బతుకమ్మ ఉత్సవానికి మరింత ఊపును తీసుకువచ్చారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆర్టీసీ డిపో మేనేజర్ కే సురేష్ మాట్లాడుతూ ప్రకృతికే అందం మన బతుకమ్మ సంబురమని ఇలాంటి బతుకమ్మ పండుగను తాండూరు పట్టణంలోని ఆర్టీసీ కార్యాలయంలో ఇంత ఆనందంగా జరుపుకోవడం ఈ కార్యక్రమంలో మహిళ ఉద్యోగులు ఉద్యోగ బాధ్యతల ఒత్తిడిని మరిచి ఆనందంగా ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆర్టీసీ డిపో అధికారులు కండక్టర్లు & డ్రైవర్స్ ఆర్టిసి డిపోకు కు కొత్త శోభను తీసుకువచ్చారని అన్నారు. అదేవిధంగా ఆర్టీసీ స్టాప్ ఉద్యోగులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా
బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజాభీష్టం మేరకే భారత్ ఖాదీ బండార్ షోరూం ఏర్పాటు

**-భారత్ ఖాదీ బండార్,రవి టెక్స్ టైల్స్ నిర్వాహకులు కత్తుల రవి..**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** వినియోగదారులకు నాణ్యమైన వస్త్రాలను అందించడమే లక్ష్య%శీ%గా ఖాదీ బండార్
నూతన వస్త్ర షోరూంని ప్రారంభించినట్లు నిర్వాహకులు కత్తుల రవి అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ ఖాదీ బండార్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఫాస్టర్ బాబురావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు రవి మాట్లాడుతూ ఖద్దరు వస్త్రాల వినియోగ దారులకు నాణ్యమైన వస్త్రాలను అందించడమే కాక పాటు సరసమైన ధరలకే కోరుకున్న వస్త్రాలు ఈ షోరూ%శీ% లభించనున్నట్లు తెలిపారు. ఇచ్చట ఎమ్మెల్యే ఖాదీ,కాటన్ ఖాదీ,పొందూరు ఖద్దర్,మట్కా ఖద్దర్ లతో పాటు పలు రకాల ఖాదీ బండార్ వస్త్రాలు అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు.గత 20 ఏళ్లుగా వస్త్ర రంగంలో రాణిస్తూ వినియోగదారుల మన్ననలు పొందుతున్నామని,అదే మాదిరిగానే ఖాదీ బండార్ వస్త్ర ప్రపంచాన్ని కూడా ప్రజలు ఆదరిస్తారని ఆకాంక్షిస్తున్నారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కత్తుల అరుణ,జాన్ మార్క్, గాబ్రియేల్,మీసాల ప్రభుదాస్, ప్రేమ్ కుమార్,చింత జాన్ విల్సన్,పరశురామ్,అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ దుర్గాదేవి నవరాత్రోత్సవములు జరుగుతున్న సందర్భంగా

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** సూర్యాపేట పట్టణం పలు వార్డులలో (శాంతినగర్) 6వ వార్డ్ కౌన్సిలర్ లింగ నాయక్ కుంచం మధు, శీను మరియు (శ్రీనివాస కాలనీ) 36వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ షేక్ ఫారూఖ్ ఆధ్వర్యంలో దుర్గాదేవిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి అనుగ్రహం నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనసారా కోరుకొని అనంతరం ముఖ్యఅతిథిగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలలో పాల్గొని ముందస్తు బతుకమ్మ మరియు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి
కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీమ్స్ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి కౌన్సిలర్స్ మరియు వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మహాలక్ష్మి అవతారం లో దుర్గా దేవి...



**అక్షర విజేత,పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరం పేట మండలంలోని విరోజిపల్లి గ్రామం లో దుర్గా దేవి శరన్నవరాత్రులు పురస్కరించుకుని శ్రీ దుర్గా భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో,ప్రజల సహకారం తో దేవి నవరాత్రులు ,ప్రత్యేక పూజలు కన్నుల పండుగగా జరుపుకుంటున్నారు.
రూపాయల దండలతో మహాలక్ష్మి రూపంలో ప్రత్యేక అలంకరణలతో దర్శనమీవ్వగా విశేషంగా ఉండటం తో ప్రజలు అలౌకిక ఆనందం పొందినారు.
రాష్ట్ర అర్చక సంఘం ఉపాధ్యక్షులు స్థానిక పురోహితులు శ్రీ గుడి చంద్రశేఖర్ గారి వేదిక నిర్వహణ లో పూజలు విశేషంగా జరుగుతున్నాయి. మహిళా సభ్యుల తో కుంకుమార్చన, బతుకమ్మ ఆట పాటలు, చిన్నారి విద్యార్థులకు పుస్తకాలు ,పలకలు , బలపాలు , నోట్ బుక్ లు, పెన్నులు మాత వద్ద పూజించి ఉచిత పంపిణీ చేసారు. ఎన్నో రకాల నైవేద్యాలు అమ్మవారి సమర్పించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంపాక్ట్ ఫౌండేషన్ - సర్టిఫైడ్ ట్రెయినర్


**అక్షర విజేత ,హైదరాబాద్: ప్రతినిధిః** ఇంపాక్ట్ ఫౌండేషన్ నిర్వహించిన ట్రెయిన్ ద ట్రైనర్ శిక్షణ కార్యక్రమం లో సర్టిఫైడ్ ట్రైనర్ గా ఎంపిక అయ్యి సర్టిఫికెట్ తీసుకున్న రిటైర్డ్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ రచ్చ కరుణాకర్ స్కూల్స్,కాలేజెస్ నందు మోటివేషనల్ ఇంపాక్ట్ ప్రోగ్రామ్స్ అన్ని చెప్పగలరు .ఇంపాక్ట్ ఫౌండర్. మోటివేషన్ స్పీకర్ గంప నాగేశ్వర రావు చేతుల మీదుగా ఈ సర్టిఫైడ్ ట్రైనర్ సర్టిఫికెట్ ప్రజెంట్ చేయడం జరిగింది. ఈ శిక్షణ సికింద్రాబాద్ మినర్వా గ్రాండ్ హోటల్ లో 2 రోజుల పాటు జరిగింది. ఈ శిక్షణ లో ఒక వ్యక్తీ ఉన్న స్థానం నుంచి ఉన్నత స్థానాన్ని సాధించడం ఎలా అనేది బోధించడం జరుగుతుంది. ఈ శిక్షణ లోపాల్గొని సర్టిఫికెట్ పొందిన ట్రైనర్ తన గ్రామం. పట్టణం మరియు మండలం . రాష్ట్రం లో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు. మరియు కళాశాలలో ఉచిత వ్యక్తిత్వ వికాస శిక్షణ ఇవ్వడా నికి అర్హులు అని వ్యక్తిత్వ వికాస శిక్షణ నిపుణులు, మోటివేషన్ స్పీకర్ , ప్రముఖ సైకాలజిస్ట్ , ఇంపాక్ట్ ఫౌండర్, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ అధినేత గంపా నాగేశ్వర రావు పేర్కొన్నారు. ఈ శిక్షణ లో రిటైర్డ్ ప్రిన్సిపాల్ రచ్చ కరుణాకర్ సర్టిఫికెట్ తీసుకోవడం తనకి ఎంతో ఆనందాన్ని ఇచ్చింది అని అలానే తన కుటుంబ సభ్యులు మరియు



తోటి స్నేహితులు ఆనందాన్ని వ్యక్త పరిచారు. తన శక్తి కొలది అన్ని ప్రభుత్వ పాఠశాలలు , ప్రభుత్వ గురుకులాలలో మరియు కళాశాలలో ఉచిత వ్యక్తిత్వ వికాస శిక్షణ ఇవ్వడానికి సిద్ధం గ వున్నాను అని రచ్చ కరుణాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో గంప నాగేశ్వర రావు, నేషనల్ సెక్రటరీ శ్రీ రామ చంద్రుడు , నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మాధవి , ఇంపాక్ట్ ట్రెయిన్ ద ట్రైనర్ సీనియర్ మెంటర్స్ మరియు ఇన్చార్జి కోటకొండ మహేంద్ర పాల్గొన్నారు.

# 2024 డీఎస్సీలో మెరిసిన ఎల్కూరు ముత్యం

**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం ఎలుకూరు గ్రామానికి చెందిన వై.గోపాల్ S/O వై.రంగస్వామి (కాకెప్ప) ఎల్కూర్ డీలర్ తిప్పన్న అన్న కొడుకు 28 సంవత్సరాలు ఎస్ జి టి లో ఉత్తీర్ణత సాధించాడు. జరిగిన ఎల్బీ స్టేడియంలో జరిగిన కొలువుల పండుగ నియామకాల సమావేశంలో జరిగిన ముఖ్యమంత్రి సమక్షంలో నియామక పత్రాన్ని అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు సంతోషపడుతూ హర్షం వ్యక్తం చేశారు. గ్రామస్తులు కూడా ఎంతో కష్టపడి ఉద్యోగాన్ని సాధించిన గోపాల్ ను అభినందించారు.



# అహిల్ పాల్ తెలంగాణ క్రికెట్ జట్టు కు ఎంపిక

**-ఉమ్మడి నల్గొండ జిల్లాస్థాయి అండర్ 14 క్రికెట్ పోటీలలో ప్రతిభ కనబర్చిన సూర్యాపేట జట్టు అహిల్ పాల్**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** నల్గొండ జిల్లా స్థాయి అండర్ 14 బాలుర క్రికెట్ సెలక్షన్స్ లో సూర్యాపేట జట్టు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. శనివారం సూర్యాపేట జిల్లాకేంద్రంలోని సుజీమ్ క్రికెట్ స్టేడియం కుడకుడ నందు నిర్వహించిన ఈ క్రికెట్ సెలెక్షన్స్ లో కాకతీయ హై స్కూల్ కు చెందిన అహిల్ పాల్ 8వ క్లాస్ ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కాకతీయ హై స్కూల్ కరస్పాండెంట్ గాలి రమేష్ అహిల్ పాల్ ని అభినందించారు .సుజీమ్ క్రికెట్ అకాడమీ మరియు కోచ్ అభినందిబిచారు .

# స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయ నియామక పత్రన్ని అందుకున్న నరేష్



**అక్షర విజేత కడెం :** తెలంగాణ ప్రభుత్వం 2024 డీఎస్సీ ఉపాధ్యాయ నియామక పత్రాన్ని బుధవారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ చేతుల మీదుగా మండల కేంద్రానికి చెందిన చిట్టిని నరేష్ఉపాధ్యాయ ఉద్యోగ నియామక పత్రాన్ని అందుకున్నారు. చిట్టిడి నరేష్ ఇదివరకే కార్యదర్శి ఉద్యోగం సంపాదించి మండలంలోని కొత్త మద్దిపడిన కార్యదర్శిగా నిధులు నిర్వహిస్తున్నారు. ఉద్యోగం చేస్తుండగానే మరో ఉద్యోగానికి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయి ఉద్యోగం సంపాదించడంతో పలువురు ఆయనను అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రవీందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు..

# దుర్గామాతను దర్శించుకున్న కడెం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి



**అక్షర విజేత కడెం :** మండలంలోని సారంగాపూర్ గ్రామంలో దుర్గామాతను బుధవారం కడెం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. శరన్నవరాత్రుల్లో ఏడో రోజు కనక దుర్గమ్మ చదువుల తల్లి సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గామాతకు ఎస్సై తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు వేరువేరుగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు సతీష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కోల శ్రీనివాస్, ఆకుల లచ్చన్న, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఉన్నారు.

# కడెం రామాలయంలో ఘనంగా దుర్గామాత చండీ హోమం..

**అక్షర విజేత కడెం :** కడెం మండల కేంద్రంలోని శ్రీ సీతారామల యంలో దుర్గ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత ఘనంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం ఆలయ ప్రాంగణంలో ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో చండీ హోమం



అలంకరించి విశేష పూజలు చేశారు .అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమాల్లో గ్రామంలోని మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని నిర్వహించారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేకంగా దర్శించుకున్నరు.

## గడికోటలో సామూహిక కుంకుమార్చనలు...



**అక్షర విజేత,పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట్. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ను పురస్కరించుకొని పెద్ద శంకరంపేట లోని గడికోటలో బుధవారం మహిళలు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. గడికోటలో అమ్మవారు భక్తులకు సరస్వతి దేవి రూపంలో ప్రత్యేక అలంకరణలో దర్శనమివ్వగా ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు చేశారు. పేట మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గడికోట ఉత్సవ సమితి బాధ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**-మరోసారి భారీ వాహనానికి జరిమానా**

**-రెండవసారి పట్టుబడితే సంబంధిత వ్యాపారి మీద చట్టపరమైన చర్యలు**

**-ఎస్సై సాయిరాం వెల్లడి**




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం ఆధ్వర్యంలో ప్రజలకు, వాహన చోదుకులకు ఏటువంటి ఇబ్బందులు లేకుండా ఏప్పటికప్పుడు జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణ కొరకు అనేక రకాలుగా చర్యలు చేపడుతున్నారు.. భారీ వాహనాలకు టౌన్ పరిధిలోకి ఉదయం తొమ్మిది గంటల దాటిన తర్వాత అనుమతి లేకపోయినా ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి టౌన్ లోకి లోడింగ్ తో వచ్చిన భారీ వాహనానికి ట్రాఫిక్ ఎస్ఐ రూ 2,400 జరీమన విధించారు.... ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ...... జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణ కొరకు సమిష్టిగా పని చేస్తున్నామని తెలిపారు.. భారీ వాహనాలకు ఉదయం తొమ్మిది దాటిన తర్వాతకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఉండదని తేల్చి చెప్పారు.. ఐనా సరే కొంతమంది నిబంధనలు అతిక్రమించి.... టౌన్ లోకి రావడంతో అనేక రకాలుగా ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుందన్నారు.... పట్టుబడి జరిమానా విధించిన వాహనాలు రెండవసారి నిబంధనలు అతిక్రమిస్తే సంబంధిత వ్యాపారి మీద కూడా చట్టపరమైన చర్యలు తప్పవాని హెచ్చరించారు..

## ఘనంగా మస్తాన్ బాబా జన్మదిన వేడుకలు

**అక్షర విజేత హన్మకొండ బ్యూరో చీఫ్** అక్షర విజేత హన్మకొండ జిల్లా బ్యూరో చీఫ్, డిజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఆదిల్ కనిష్ట పుత్రుడు ఎండి మస్తాన్ బాబా పుట్టినరోజు వేడుకలు ఘనగా జరిపారు ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు, బంధువులు పాల్గున్నారు.



## ఈ-ఆఫీసులో ద్వారానే ఫైల్స్ కదలాల్సిందే : కలెక్టర్ శశాంక వెల్లడి.



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో** ఈ -ఆఫీసు విధానంలో వచ్చిన ఫైళ్లను పరిశీలిస్తామని కలెక్టర్ శశాంక స్పష్టం చేశారు.బుధవారం సమీకృత సముదాయ భవనంలో జిల్లా అధికారులతో సమవేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ఈ-ఆఫీసు ద్వారా వచ్చిన ఫైళ్లను మాత్రమే పరిశీలిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.పరిపాలన అంశాల్లో వ్యవహరించాల్సిన విధానాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఫైళ్ళ విషయంలో చివరి నిమిషం వరకు ఆలస్యం చేసి,తదనంతరం ఫైళ్ళ ఆలస్యానికి కారణమౌతూ నిర్వీర్యం చేసే అధికారులపై చర్యలు తప్పవన్నారు.జిల్లా అధికారులు,మున్సిపల్ అధికారులు,సెక్షన్ అధికారుల వరకు ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఇప్పటి వరకు ఈ-ఫైల్ విధానంలో ట్రైనింగ్ తీసుకోని టోకన్లు అందుకోలేని అధికారులు త్వరతిగతిని ఈ-ఆఫీస్ టోకన్ లు కొనుగోలు చేయాలని తెలిపారు.ప్రతి శాఖకు సంబంధించిన మెయిలింగ్ నిర్వహాణ విధానంలో కూడా అధికారిక ఇమెయిల్ వాడాలని తెలిపారు.ఇప్పటికే ప్రాథమిక దశలో ఈ-ఆఫీస్ నిర్వహణపై రెండు దఫాలుగా జిల్లా వివిధ శాఖల అధికారులకు,శాఖల సిబ్బందికి శిక్షణ ఇచ్చామని తెలిపారు.జిల్లాలో అమలుపరుస్తున్న ఈ-ఆఫీస్ ప్రణాళికలను వివిధ శాఖలతో రూపొందించి అమలుపరుస్తున్న కార్యాచరణ ప్రణాళికల సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్ని శాఖలకు అందించామని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ సంగీత, జిల్లా పరిషత్ సీఈవో కృష్ణ రెడ్డి, ఎన్. ఐ. సి. అధికారి స్వర్ణలత, జిల్లా అధికారులు, తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు...

## మద్యాన్ని, మత్తు పదార్థాలను నిషేధించాలి దేశానికి వెన్నుముక అయినటువంటి యువతను కాపాడాలి.

**-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగ సుధా**



**అక్షర విజేత నర్సంపేట/** ఎనిమిదవ రోజు బతుకమ్మ ఉత్సవాల్లో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , వంగల రాగసుధ పిలుపు మేరకు ...

బతుకమ్మ ఉత్సవాలలో యువతను చైతన్యపరిచే ప్లకార్డులు ప్రదర్శించిన మహిళలు .సమాజంలో జరుగుతున్న సాంఘిక అసమానతలు రూపుమాపడం కోసం మహిళలు చైతన్యంతో పోరాడాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వంగల రాగసుధ పిలుపునిచ్చారు .బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా నర్సంపేట పట్టణంలోని కారల్ మార్క్స నగర్ లో మహిళలు జరుపుకుంటున్న బతుకమ్మ ఉత్సవాలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, దేశ అభివృద్ధికి వెన్నుముకైనా యువత పాలకుల నిర్లక్ష్యంతో నిరుద్యోగ సమస్య పెను సవాలుగా మారి, కుల మతాల మూఢవిశ్వాసాలు, మత్తు పదార్థాలు, సంఘ వ్యతిరేక కార్యకలాపాల, విష సంస్కృతిలో యువత తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యరహిత, మత్తు పదార్థరహిత దేశం,రాష్ట్రాలుగా చేస్తామని ప్రగల్బాలు పలుకుతూనే, వాటిని నిర్మూలించి యువకులను కాపాడడంలో విఫలం చెందుతున్నారని, మరోవైపు అరచేతిలో( సెల్ ఫోన్స్ లో ) అస్లీలాన్ని చూస్తూ యువత పెడదోవ పడుతున్నారని, మహిళలపై దాడులు,అత్యాచార ఘటనలు పెరిగిపోవడానికి ప్రధాన కారణం అశ్లీల వీడియోలు విచ్చలవిడిగా ప్రసారం చేయడం వల్లనే అని, మద్యం వల్ల మహిళల తాళిబొట్లు తెగి ఒంటరి మహిళలుగా మిగులుతున్నారని, మహిళలే కుటుంబ భారాన్ని మోయాల్సిన పరిస్థితి అని, ఎంతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాల్సిన బతుకమ్మ పండుగను, పెరిగిన ధరల కారణంగా జరుపుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే మహిళలు పడుతున్న ఇబ్బందులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలిసే విధంగా మద్యాన్ని నిషేధించి- మహిళల తాళిబొట్లు కాపాడాలని, అశ్లీల వెబ్ సైట్లను తొలగించాలని, మత్తు పదార్థాలను నిషేధించి- యువతను కాపాడాలని, డ్రగ్స్ రహిత తెలంగాణ కావాలని, ఫ్లా కార్డ్స్ ప్రదర్శిస్తూ బతకమ్మ ఆడారని, ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మద్యపానాన్ని నిషేధించాలని, సెల్ ఫోన్స్ లో అశ్లీల వెబ్ సైట్లను తొలగించాలని, మత్తు పదార్థాలను నిర్మూలించి దేశ అభివృద్ధికి వెన్నుముక అయినటువంటి యువతను కాపాడాలనిహెచ్చరించారు. బతుకమ్మ ఉత్సవాల స్ఫూర్తితో మూఢాచార , అశ్లీల ప్రసారాలకు వ్యతిరేకంగా , మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా మహిళలంతా చైతన్యవంతమై తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యూ నాయకులు చొప్పరి పద్మ,బోళ్ల హరిత, జన్ను జమున, మైదం పద్మ , గణిపాక బిందు, మాలమ్మ, లక్ష్మి, గీత,నరసమ్మ,సాంబ,భవాని,రమ్య, సరస్వతి, కాలనీవాసులు పాల్గొన్నారు .

## బహుజనులకు రాజ్యాధికారమే సాధించడమే కాన్షీరామ్ లక్ష్యం

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న**



**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో:** జోగులాంబ జిల్లా బిఎస్పి వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షీరామ్ 18వ వర్ధంతిని గద్వాల జిల్లా కేంద్రం హరిత టూరిజం లో పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న, రాష్ట్ర ఈసీ నెంబర్ గణపురం కృష్ణ, నాగర్ కర్నూల్ జిల్లా ఇన్చార్జి బిస్మిల్లా యేసేపు ఉన్నారు పాల్గొన్నారు, వారు మాట్లాడుతూ.. దేశంలో ఎవరి జనాభా ఎంతో.. వారి వాటా అంతా అంటూ దేశంలోని పలు రాజకీయ పార్టీల నాయకుల్లో రాజకీయ ప్రకంపనాలను సృష్టించిన మహా మేధావి కాన్షీరామ్ గారని అన్నారు. బీసీ సామాజిక వర్గాలకు రిజర్వేషన్ల కొరకు మండల్ సిఫారసులను అమలు చేయాలని.. మండల్ కమిషన్ అమలుకరో..నైతో కుర్చీ ఖాళీ కరో అని అప్పటి ప్రధానమంత్రి విపి సింగ్ కు అల్టిమేట్ జారీ చేసి తద్వారా బీసీలకు రిజర్వేషన్లను అమలు చేయించిన ఘనత కాన్షీరామ్ కే దక్కుతుందన్నారు. పదండి మీ కాళ్ళ మీద పార్లమెంటుకు అని బహుజన సమాజాని చైతన్యవంతం చేసి కూటికి లేనోళ్ళని కూడా పార్లమెంటు, అసెంబ్లీలకు కాన్షీరామ్ పంపడం జరిగిందన్నారు. నేటికీ కూడా బీసీ కులాలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించడానికి బహుజన్ సమాజ్ పార్టీ కృషి చేస్తుందన్నారు. దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సామాజిక వర్గాల ఐక్యతంగా ఉండి బహుజన రాజ్యాధికారం దిశగా ప్రయాణించాలని పిలిపించారు. బహుజన రాజ్యాధికారం కేవలం బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షీరామ్ పని విధానం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కన్న కలలను కాన్షీరామ్ పని విధానంతో సాధించాలన్నారు. కార్యక్రమంలో లిబిఎస్పి జిల్లా అధ్యక్షులు ఆకే పోగు రాంబాబు,జిల్లా ఉపాధ్యక్షులు మణికుమార్, గద్వాల అసెంబ్లీ ఇన్చార్జి బండారి రాజు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు సవరన్న మరియు బీఎస్పీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com